# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,164 | పేజీలు -12 | ఆదివారం - 12 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# హర్మ్యూజ్‌లో కొత్త చిక్కు

: సీమైన్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో.. ఇరాన్‌కు తెలియదట!

పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హర్మ్యూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు

ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..!




ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ మిగతా..2లో




## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు
- సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు
- సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటన
- తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం

# అందమైన ముసుగులో చేస్తున్న మోసం

## వారిని ఎలా గెంటేశారో అందరికీ తెలుసు

- బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది
- లోక్‌సభ సీట్ల పెంపుతో రాష్ట్రాల మధ్య వివక్ష అంతరాలు పెరుగుతాయి
- ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు
- అప్పుడు బండి, కిషన్‌రెడ్డిలకు చప్రాసీ పదవి కూడా దొరకదు




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రేవంత్‌రెడ్డి విమర్శియిచారు. 'గతంలో బీఆర్ఎస్‌లో సీనియర్లుగా ఉన్న ఆలె నురేంద్ర, దేశిని చిన్న మల్లయ్య, ఈటల రాజేందర్, విజయశాంతి లాంటి మిగతా..2లో




## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

- కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తాం
- పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై చర్చా
- స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తా
- కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదు




## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని
- ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయం
- మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మిగతా..2లో

## మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనం

- బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు
- బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం
- చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు
- బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోంది



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు మిగతా..2లో




## పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

- మోదీ, రాహుల్ గాంధీ సంభాషణ..!
- దేశ రాజకీయాల్లో ఉప్పు-నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి
- ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం

## శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!


డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపన




అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి

ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన


## ప్లాన్ బీ లేదు.. ఇరాన్‌తో చర్చలకు ముందు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం

పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు

"వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదు" అని స్పష్టం




## జగన్ పేరులో 'గన్' ఉంది, వైఎస్ అవినాష్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉంది

- "ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?
- పులివెందులకు 'అవి గొడ్డలి' అని పేరు పెట్టండి: షర్మిల సెటైర్
- జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల

# పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

## 'జూ3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమం

- గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి
- క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి
- 'క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం
- టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు... క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు
- గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు



అమరావతి: ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా మిగతా..2లో



## జగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సమాధానమిస్తుంది: సీఎం చంద్రబాబు

అమరావతి: పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. "జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...!




ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం

శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...!

ఢిల్లీ: ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది. ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను (ూత్‌అ−ూఎెఎవం్ూతీము ఐవఅఋశ్రీ −ూ2్ూణ) పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ూ2్ూణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి. భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల వేళ అమెరికా తన నిఘా వర్గాలను ఉటంకిస్తూ చైనాపై సంచలన ఆరోపణలు చేసింది. డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపించింది. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి. భుజంపై నుంచి ప్రయోగించే ఈ క్షిపణులు తక్కువ ఎత్తులో ప్రయాణించే యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను సులభంగా కూల్చివేయగలవు. అంతర్జాతీయంగా విమర్శలు రాకుండా ఉండేందుకు చైనా ఈ ఆయుధాలను నేరుగా కాకుండా మూడో దేశం ద్వారా ఇరాన్‌కు చేరవేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ సమయాన్ని ఇరాన్ తన ఆయుధ సంపత్తిని తిరిగి సమకూర్చుకోవడానికి ఉపయోగించుకుంటోందని అమెరికా అనుమానిస్తోంది. ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో 'మమ్మల్ని మోసం చేయాలని చూడొద్దు' అని జేడీ వాన్స్ ఇప్పటికే ఇరాన్‌ను గట్టిగా హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను చైనా ఖండించింది. తాము ఏ దేశానికీ ఆయుధాలు సరఫరా చేయడం లేదని, బాధ్యతాయుతమైన దేశంగా శాంతి చర్చలకే మద్దతిస్తామని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ తాజా పరిణామాలతో ఇస్లామాబాద్ చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా తన వైఖరి మార్చుకోకపోతే, వచ్చే నెలలో జరగాల్సిన ట్రంప్-జిన్‌పింగ్ భేటీపైనా దీని ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్లాన్ బీ లేదు.. ఇరాన్‌తో చర్చలకు ముందు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో ప్రారంభమయ్యాయి. అయితే, ఈ చర్చలు విఫలమైతే తమ వద్ద ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళిక (ప్లాన్ బీ) లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చర్చల కోసం ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరగ్చీలతో కూడిన ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకుంది. వారికి పాకిస్థాన్ మంత్రి ఇషాక్ దార్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వాగతం పలికారు. అమెరికా తరపున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. పారిస్ నుంచి బయలుదేరే ముందు వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. "వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదు" అని స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా క్షిపణి దాడులతో అట్టుడికిన గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం రెండు వారాల కాల్పుల విరమణ అమలవుతోంది. ఈ ప్రశాంత వాతావరణంలోనే చర్చలు జరుగుతున్నప్పటికీ, అమెరికా తన బలగాలను పశ్చిమాసియాలో మరింతగా మోహరించడం ఉద్రిక్తతలను పెంచుతోంది. చర్చలకు ముందే ఇరు దేశాలు తమ తమ డిమాండ్లతో ముందుకు వచ్చాయి. అమెరికా 15 పాయింట్ల ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించగా, ఇందులో ఇరాన్ తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను అప్పగించాలని, సైనిక పరిమితులను అంగీకరించాలని షరతులు విధించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా ఇరాన్ 10 పాయింట్ల ప్రణాళికను పంపింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని, హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అమెరికా గుర్తించాలని కోరింది. "ఇరాన్ సైన్యం ఓడిపోయింది. వారి వద్ద కొన్ని క్షిపణులు, పరిమిత తయారీ సామర్థ్యాలు మాత్రమే ఉన్నాయి. మా సైన్యం అద్భుతంగా పని చేసింది. వారిని గట్టిగా దెబ్బతీశాం" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. మరోవైపు వచ్చే వారం లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య కూడా చర్చలు జరగనుండటం ఈ ప్రాంతంలో దౌత్యపరమైన ప్రయత్నాలకు సూచికగా నిలుస్తోంది.

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జగన్ పేరులో 'గన్' ఉంది, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉంది

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏపీ రాజధానికి 'మావిగన్' అని పేరు పెట్టాలన్న జగన్ ప్రతిపాదనను ఆమె తీవ్రంగా ఎగతాళి చేశారు దీనికి కౌంటర్‌గా, పులివెందుల నియోజకవర్గానికి 'అవి గొడ్డలి' అని పేరు మార్చాలంటూ సంచలన సెటైర్ వేశారు. ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపాయి. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల, వైసీపీ సిద్ధాంతంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?" అని ఆమె ప్రశ్నించారు. జగన్ పేరులో 'గన్' ఉందని, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉందని, వారి ఆలోచనా విధానం కూడా హింస చుట్టూనే తిరుగుతుందని ఆమె ఆరోపించారు. వివేకా హత్య కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ, "అమరావతికి మీ పేరు మీద 'మావిగన్' అని పెడితే, పులివెందులకు అవినాష్ రెడ్డి పేరు మీద 'అవి గొడ్డలి' అని పెట్టాలి" అని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని అమరావతి కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని షర్మిల విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చివేయడంతోనే పాలన మొదలుపెట్టారని గుర్తుచేశారు. "ఇప్పుడు అమరావతి వద్దు, మావిగన్ పెడతారట. ఈ ఐడియా అంత అద్భుతంగా ఉంటే, ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు?" అని ఆమె నిలదీశారు. 'మావిగన్'కు ఖర్చు తక్కువైతే, మరి మూడు రాజధానుల ప్రతిపాదన ఎందుకు తెరపైకి తెచ్చారని ప్రశ్నించారు. జగన్ 'మావిగన్' ప్రతిపాదనపై తమ వైఖరి ఏంటని అడుగుతున్నారని, ఎవరైనా ఓ జోక్ వింటే గట్టిగా నవ్వాలి తప్ప స్పందించాల్సిన అవసరం లేదని ఆమె కొట్టిపారేశారు. ఇదే సందర్భంలో, గతంలో నిండు సభలో వైఎస్ విజయమ్మను అవమానించినందుకు మంత్రి బొత్స సత్యనారాయణ ఎంత ఏడ్చినా తక్కువేనని కూడా షర్మిల వ్యాఖ్యానించారు.

# పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

మొదటి పేజి తరువాయి

పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే సమయంలో, పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఆర్థిక స్వావలంబన కోసం 'జు3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరాల్లో చంద్రబాబు చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో నేరుగా సంభాషిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, పరిపాలన అంశాలపై తన సుదీర్ఘ అనుభవాన్ని పంచుకుంటున్నారు. గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై కార్యకర్తల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి," అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు. "పార్టీ నేతలు, కార్యకర్తల కోసం జు3 ప్రోగ్రాం తీసుకొస్తాం. నీతి, నిజాయతీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ ఇచ్చారు. "నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచించానో, టీడీపీ కుటుంబం కోసం కూడా అదే విధంగా ఆలోచిస్తున్నాను" అని ఆయన పేర్కొనడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రత్యర్థి పార్టీల తీరును సమర్థంగా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

## అందమైన ముసుగులో చేస్తున్న మోసం

మొదటి పేజి తరువాయి

ఎంతోమందికి ఏం జరిగిందో, వారిని ఎలా గెంటేశారో అందరికీ తెలుసు..' అని వ్యాఖ్యానించారు. 'నియోజకవర్గాల పెంపు అనేది అందమైన ముసుగులో చేస్తున్న మోసం. బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది. గతంలో ఇలాగే హడావుడి చేసి రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చారు. రైతుల ఆందోళనతో మళ్లీ వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు ఈ బిల్లుపై సౌత్‌లో రియాక్షన్ వస్తే, బీజేపీ పాలిత చిన్న రాష్ట్రాలు సహా.. ఇతర చిన్న రాష్ట్రాలు వ్యతిరేకిస్తే కేంద్రం ఏం చేస్తుంది? ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపు (పునర్విభుజన)తో రాష్ట్రాల మధ్య వివక్ష, అంతరాలు పెరుగుతాయని, ఫలితంగా ప్రజా ఉద్యమాలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు చట్టాల్లాగే డీలిమిటేషన్ బిల్లును కూడా వెనక్కి తీసుకోకతప్పదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రుభుుత్వం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర ద్రోహం చేస్తోందని అన్నారు. ఈ రాష్ట్రాలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ఇది పార్టీల సమస్య కాదని, ప్రాంతాుల సమస్య అని చెప్పారు. 'ఇప్పటికే మేము తీవ్రమైన బాధతో ఉన్నాం.. గాయపడి ఉన్నాం.. మమ్మల్ని ఇంకా రెచ్చగొట్టొద్దు' అని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అమలు చేశారు. సోనియాగాంధీ గతంలోనే మహిళా రిజర్వే షన్ బిల్లును పెట్టారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల కోసం సీట్లు పెంచాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడున్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 181 సీట్లను మహిళలకు కేటాయించి రిజర్వేషన్లు అమలు చేయొచ్చు కదా? కేంద్రం లీకులు ఇస్తున్న ఇతర సవరణలపై ఇండియా కూటమితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు. 'నియోజకవర్గాలను ఏ ప్రాతిపదికన, ఎలా పెంచాలి అనే దానిపై కనీస చర్చ లేకుండా ఎందుకింత అర్జెంటుగా? దేశంలో 50 శాతం నియోజకవర్గాల పెంపు జరిగితే ఉత్తరాదికే పూర్తి అడ్వాంటేజ్‌గా మారుతుంది. కేవలం ఉత్తరాది రాష్ట్రాలతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దుస్థితి వస్తుంది. చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా ప్రాముఖ్యత కోల్పోతాయి. చిన్న రాష్ట్రాలు మరింత చిన్నగా, పెద్ద రాష్ట్రాలు మరీ పెద్దగా మారిపోతాయి. ఆర్థిక ప్రాతిపదికన, మెరిట్ డిజబిలిటీ విధానంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పెంపు ఉండాలి. చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాల మధ్య ఇప్పుడున్న గ్యాప్ అలాగే కొనసాగాలి. ప్రస్తుతం కేరళ, యూపీ మధ్య 60 సీట్ల తేడా ఉంది. పునర్విభజన జరిగితే అది ఏకంగా 99కి పెరుగుతుంది. ఇది ముమ్మాటికీ చిన్న రాష్ట్రాలకు ఉరితాడు లాంటిదే. భవిష్యత్తులో ఉత్తరాది సీట్లు పెరిగితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో చోటు దక్కించుకున్న బండి సంజయ్, కిషన్‌రెడ్డి లాంటి దక్షిణాది బీజేపీ నేతలకు కనీసం చప్రాసీ పదవి కూడా దొరకదు..' అని సీఎం అన్నారు.

## హర్మూజ్‌లో కొత్త చిక్కు

మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి

ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హర్మూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు. రెండు వారాల సీజ్ ఫైర్ మొదలైనా.. ఈ జలసంధి మాత్రం ఇంకా పూర్తిగా తెరుచుకోలేదు. అదీగాక హర్మూజ్‌లో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలంటూ ఇరానే స్వయంగా ప్రకటన చేసింది. ఈ పరిస్థితికి సీమైన్స్ కారణం. ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..! అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. తమపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించగానే ఇరాన్ హర్మూజ్‌ను బ్లాక్ చేయడం మొదలుపెట్టింది. జలసంధిని మూసివేశామని, అందులోకి ప్రవేశించే నౌకలకు నిప్పు పెడతామమని హెచ్చరించింది. కొన్ని నౌకలపై దాడులు కూడా జరిగాయి. తన శత్రుదేశాల నౌకలను అడ్డుకునేందుకు.. చిన్న పడవలను ఉపయోగించి సీమైన్స్ పరిచింది. దీంతో రవాణా పూర్తిగా పడిపోయి.. ఇంధన ధరలు భగ్గుమన్నాయి.

ఇప్పుడు ఆ సీమైన్స్ తలనొప్పిగా మారాయి. ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఒకవేళ రికార్డు చేసినా.. వాటికి ఉన్న పరికరాలు కొట్టుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అలాకూడా వాటిని ఉంచిన స్థానాలను గుర్తించి, తొలగించడం కష్టతరం అవుతుందని ఆ అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. వాటిని తొలగించే సామర్థ్యం కూడా దానివద్ద లేదని తెలుస్తోంది.

సీజ్‌ఫైర్ వేళ.. హర్మూజ్‌ను తెరవాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగా ఇరాన్ దానిని తెరవలేకపోతోంది. ప్రత్యామ్నాయ మార్గాలంటూ కొన్ని మ్యాప్‌లను విడుదల చేసింది. సాంకేతికంగా ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకొని దానిని తెరుస్తామని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ (ూఎమ్ఖం ూతీఝుస్త్రప్ర్మఎష్త్రఙఱ) ఇటీవల వెల్లడించడం కూడా సీమైన్స్ సమస్యను తెలియజేస్తోందని అధికారులు ఆ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక, హర్మూజ్‌ను ఇరాన్ పూర్తిగా తెరవకపోవడంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ శాంతి చర్చల్లో పురోగతి ఉంటుందో, లేదో తెలియని అనిశ్చితి నెలకొంది. ఇవన్నీ కలిసి యుద్ధం ఏ రూపు దాలుస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది.

## మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనం

మొదటి పేజి తరువాయి



ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.

చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు

అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

డిల్లీ: దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళులర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్ద్రపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్: జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ూ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కాల్పుల విరమణ తర్వాత... హర్మూజ్ దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా చల్లారడంతో నిలిచిపోయిన నౌకా రవాణా నెమ్మదిగా సాధారణ స్థితికి వస్తోంది. ఇందులో భాగంగా భారత 'జగ్ విక్రమ్' అనే ఎల్పీజీ ట్యాంకర్ కీలకమైన హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఈ మార్గంలో ప్రయాణించిన తొలి భారత నౌక ఇదే కావడం గమనార్హం. షిప్-ట్రాకింగ్ డేటా ప్రకారం... ఈ ట్యాంకర్ ఈరోజు మధ్యాహ్నానికి ఇది ఒమన్ సింధుశాఖలోకి ప్రవేశించి, తూర్పు దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యంలోని ఈ నౌక, దాదాపు 20,000 టన్నుల ఎల్పీజీని రవాణా చేస్తున్నట్లు వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు హర్మూజ్ జలసంధి ప్రాంతంలో దాదాపు 28 భారత నౌకలు చిక్కుకుపోయాయి. మార్చి ఆరంభం నుంచి ఇప్పటివరకు 9 నౌకలు పర్షియన్ గల్ఫ్ నుంచి బయటపడగా, మరో 15 భారత నౌకలు ఇంకా సురక్షిత మార్గం కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైంది. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే భారత్ వంటి దిగుమతులపై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. జగ్ విక్రమ్ ప్రయాణం ఇంధన సరఫరాపై ఆందోళనలను కొంత తగ్గించినప్పటికీ, పలు నౌకలు ఇంకా చిక్కుకొని ఉండటంతో పరిస్థితి పూర్తిగా చక్కబడలేదని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## 'దీదీ'కి మైండ్ బ్లాంక్.. బెంగాల్ బరిలో బీజేపీ బ్రహ్మాస్త్రం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచార హోరును మరింతగా పెంచింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేసిన 'సంకల్ప్ పత్ర' (మేనిఫెస్టో)ను తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండికొట్టేలా రూపొందించారు. ముఖ్యంగా మహిళలు, యువతను ఆకర్షించడంతో పాటు, బెంగాలీ సంస్కృతిని కాపాడేలా బీజేపీ చేసిన హామీలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. బీజేపీ మేనిఫెస్టోలోని ఐదు ప్రధాన అంశాలు ఇవే..

చొరబాట్లపై ఉక్కుపాదం

అక్రమ చొరబాట్లను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేసిన బీజేపీ.. చొరబాటుదారులను గుర్తించి, దేశం నుంచి పంపించే (డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్) విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని తీసుకువస్తామని, అలాగే లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు రూపొందిస్తామని హామీ ఇచ్చింది.

మహిళలకు పెద్ద పీట

మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీ నజరానాలు ప్రకటించింది. టీఎంసీ ప్రభుత్వం ఇస్తున్న 'లక్ష్మీర్ భండార్' సాయం కంటే దాదాపు రెట్టింపుగా ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, 75 లక్షల మందిని 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసింది.

యువతకు ఉపాధి

నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా ఫోకస్ పెట్టిన కమలనాథులు.. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 భృతి ఇస్తామని ప్రకటించారు. రాబోయే ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 5 లక్షల మంది యువతకు చెరో రూ.10 లక్షల ఆర్థిక సాయం (సగం గ్రాంట్, సగం వడ్డీ లేని రుణం) అందించనున్నామని తెలిపారు.

తమను బయటి వ్యక్తులుగా ముద్రవేస్తున్న టీఎంసీ వాదనను తిప్పికొడుతూ.. బెంగాలీ ఆత్మగౌరవాన్ని కాపాడతామని బీజేపీ స్పష్టం చేసింది. ఇందులో భాగంగా వందేమాతరం మ్యూజియం, ఠాగూర్ కల్చరల్ సెంటర్ల ఏర్పాటుతో పాటు అన్ని శక్తిపీఠాలను కలుపుతూ ప్రత్యేక సర్క్యూట్ అభివృద్ధి చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ.. తాజ్‌పూర్, కుల్పిలో ఆధునిక డీప్-సీ పోర్టులను నిర్మిస్తామని బీజేపీ తెలిపింది. సుందర్‌బన్స్ నుండి డార్జిలింగ్ వరకు నేరుగా జాతీయ రహదారితో పాటు, ఉత్తర బెంగాల్‌లో నాలుగు కొత్త నగరాల నిర్మాణాన్ని తమ 'సంకల్ప్ పత్ర'లో ప్రముఖంగా పొందుపరిచింది.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక పోరాటాలు నిర్వహిద్దాం.

--సిఐటియు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 11.( లోకల్ గైడ్). సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో భారతదేశంలో సామాజిక న్యాయ సాధన కోసం సిఐటియు కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి సలీం అన్నారు.శనివారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగిరి అడ్డా దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ "చదువు లేకపోతే జ్ఞానం ఉండదు. జ్ఞానం లేకపోతే నైతిక విలువలుండవు. నీతి లేకపోతే అభివృద్ధి ఉండదు. ప్రగతి లేకపోతే సంపద ఉండదు. సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావ్ పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గోపండ. రావ్ పుర, చిమ్నాబాయి. దంపతుల ఇంట జన్మించారు నాటి కట్టుబాట్లకు తగినట్టుగా పద మూడేళ్లకే ఆయనకు తొమ్మి దేళ్ల సావిత్రీబాయితో వివాహం అయింది.నాడు కులం పేరుతో జరిగిన అవమానం జ్యోతిరావ్ జీవితాన్ని మలుపు తిప్పింది. సంఘసంస్కర్తను, రచయితను చేసింది. కులవివక్షకు వ్యతిరేకంగా... దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ పోరాడారు అణగారిన వర్గాల అభ్యున్నతికి 'సత్యశోధక్ సమాజ్న నెలకొల్పారు. ఇది కులవివక్షకు ప్రశ్నిస్తూ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. సావిత్రి బాయి కూడా భర్త సహకారంతో సంఘ సంస్కరణ ఉద్యమాలలో దురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ ఈ జంట దేశంలోనే మొదటిసారి పుణెలో 1818లో బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. అక్కడ భోధించడానికి టీచర లేకపోవడంతో సావిత్రికి చదువు నేర్చి ఉపాధ్యాయు రాలిని చేశారు అంతే కాకుండా రైతులు, మహిళలు, కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించారు.తరతరాల సంప్రదాయాలను సవాలుచేస్తూ పూలే దంపతులు ఉద్యమాలు చేపట్టడం ఆధిపత్య వర్గాలకు కంటగింపయ్యింది. వారి బెడిగింపులకు ఏ మాత్రం భయపడ లేదు.వెనకడుగు వేయలేదు. వితంతు పునర్వివాహాలను సమర్థించడంతో పాటు, అనాథల కోసం ఆశ్రమాలను స్థాపిం వారు 'గులాంగిరి', 'తృతీయ రత్న' వంటి పులె రచనలు బహుశ ప్రాచుర్యం పొందాయి పక్షవాతం వచ్చి శరీరం ఒక పక్క పని చేయకపోయినా, ఎడమ చేత్తో తన చివరి పుస్తకు 'సార్వజనిక సత్య ధర్మను పట్టుదలతో పూర్తిచేసి 63 ఏళ్లకే తుదిశ్వాస విడిచారు. వారి స్ఫూర్తితో నేడు దేశంలో సామాజిక వివక్ష గురవుతున్న పేదల జీవితాలలో వెలుగు నింపడానికి సిఐటియు కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్, మల్లయ్య, అంజయ్య, లింగస్వామి శంబిరెడ్డి యాదమ్మ వెంకటమ్మ శంకర్ నాగయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 11. (లోకల్ గైడ్). బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నాడు రైతులంతా తిరగబడి ఈ దేశ స్వాతంత్రం కోసం రైతన్నలంతా 1936 ఏప్రిల్ 11వ తేదీన ఆల్ ఇండియా కిసాన్ సంఘంగా అవతరించి వీరోచితమైన పోరాటం చేసి ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో రైతులది ప్రముఖ పాత్ర ఉన్నదని అన్నారు. ఆ పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలో ఏ ఐ కె ఎస్ పతాకాన్ని సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రానికి పూర్వమే రైతుల సమస్యలపై ఎన్నో విరోచితమైన పోరాటాలు చేసిన సంఘం ఏ ఐ కె ఎస్ అని ఎంతో మంది పోరాట దిగ్గజాలు పనిచేసినటువంటి సంఘం ఏఐకేఎస్ అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను రైతులంతా ఎండగట్టి పాలకులకు బుద్ధి చెప్పాలని హితువు పలికారు. ఇండియా అమెరికా వాణిజ్య ఒప్పందాలను అమలు చేస్తే రైతులంతా ఆత్మహత్యలు చేసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కరెంటును రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని రాబోయే కాలంలో కరెంటును రైతులకు అందకుండా దూరం చేసే కుట్ర ఉందని అన్నారు. రైతుల నుండి భూమిని దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాల సంస్కరణలు తీసుకొస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రైతుల నోటికాడి ముద్దను అపహరిస్తుందని విమర్శించారు. దేశంలో ఇప్పటికే లక్షలాది మంది రైతులతో పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ ఎన్నో రకాల చట్టాలు తెచ్చిన రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం అమలుకు నోచుకోలేని పరిస్థితి ఈ దేశం లో ఉందని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతన్నలు ఏడ్చిన రాజ్యం బాగుపడదని నిత్యం ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న మన పాలకులు రైతులు పండించిన పంటకు ఎందుకు కనీస మద్దతు ధర కల్పించరు అని ప్రశ్నించారు. నేటి కైనా రైతులపై వేస్తున్న బారాలను పన్నులను ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వాలను గద్దె దింపాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా నాయకులు నల్పరాజు సైదులు,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊట్కూరు మధు,బొల్లు రవీందర్,మట్టయ్య, వెంకటయ్య,మధు, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వంగూరి వాచకం -నవరత్నాలు

1.నీటికున్న బలం తెలీదుగా
ఉప్పెనగా పోటెత్తేవరకు
మాటకున్న విలువ తెలీదుగా
చప్పట్ల మోత మోగేవరకు.

2.ఆకాశానికి నిచ్చెన
వేస్తున్న ఇండ్లు
పాతాళంలో పడక
వేస్తున్న నీళ్లు.

3.వెలిగిపోతున్నానని
మురువకు
చమురున్నంతవరకేనని
మరువకు.

4.ఉన్నత లక్ష్యం చేరాలంటే
ఉండాలి కొంత అణిగి
ఎత్తైన పర్వతం ఎక్కాలంటే
నడవాలి కాస్త ఒరిగి.

5.చేయాలంటే
దొరికేను కదా తీరిక
వద్దనుకుంటే
సాకులకు కరువేలేదిక.

6.పొగిలిపోయేదెవేల
పొంగిపోయిన పాలకు
నీకు చెందిన "పాలు"
మిగిలిన పాలే కదా.

7.ఇద్దరు కొట్టుకుంటుంటే
చూసిన వారంటారు తప్పు
చక్కగా కొట్టుకోకపోతే
చూసిన వైద్యుడంటాడు ముప్పు.

8.మన వీపు చరిస్తే
మనసు వికాసం
తన జబ్బ చరిస్తే
మనకు విలాపం.

9.కష్టమొస్తే ఎందుకు
అవుతావు బేజార్
కష్ట కాలంలోనే కదా
కావాల్సింది హుషార్.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



# ఇసుక మాఫియా పై కొరడా ఆపరేషన్ సాండ్...

వాగులపై పోలీసుల దాడులు..

వారం రోజుల నుంచి నిరంతర తనిఖీలు

ఇప్పటివరకు 30 ట్రాక్టర్ల సీజ్

ఇసుక ఉన్న ప్రాంతంలో సర్పంచులు వీడిసి సభ్యుల జులుంలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లాలో గత కొద్ది రోజుల నుంచి పెద్ద ఎత్తున కొనసాగుతున్న ఇసుక దందాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి పోలీసులు ఇసుక లభించే వాగులు రీచులపై ఉధృతంగా దాడులు చేపడుతున్నారు. సారంగాపూర్ లోకేశ్వరం బాసర భైంసా లక్ష్మణ చందా నిర్మల్ తో పాటు తదితర మండలాలలో పోలీసులు విస్తృతస్థాయిలో దాడులు



కొనసాగిస్తున్నారు. పోలీసుల దాడుల కారణంగా ఇప్పటివరకు 50 టన్నుల ఇసుక స్వాధీనం కాగా 30 ట్రాక్టర్లు జెసిబిలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో వారికి మద్దతుగా పెద్ద ఎత్తున ఒత్తిళ్లు కొనసాగుతున్నాయి. ఈ ఒత్తిళ్ల కారణంగా సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులు ఇసుక అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు అయితే ఎస్పీ జానకి షర్మిల రాజకీయ అధికార ఒత్తిళ్ల పక్కన పెట్టి ఇసుక మాఫియా పై కొరడా జలిపించడం మొదలుపెట్టారు. తనపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఆ వత్తులను పక్కనపెట్టి ఇసుక రవాణా తవ్వకాలను అడ్డుకోవడమే ఎస్పీ రక్షంగా పెట్టుకున్నారు. దీనికి అనుగుణంగా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆ బృందాలను రంగంలోకి దించారు ప్రస్తుతం రాజకీయ నేతలకు వీడీసీలకు అక్రమార్కులకు పెద్ద ఆదాయ అనరుగా మారిన ఈ ఇసుక దందాను అడ్డుకోవడం అందరికీ కష్టతరంగా మారింది అయితే దీనికోసం గాను ఎస్పీ స్పెషల్ డ్రైవ్ చేసి ప్రత్యేక బృందాల చేత దాడులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు సంబంధిత చట్టపరిధిలోని కేసులతో పాటు ఇసుకను తరలించే వాహనాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు అయితే ఇప్పటివరకు పరిస్థితిలో మార్పు కనిపించకపోతే ఇక అక్రమార్కులపై పిడిఎఫ్ కింద కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడేది లేదంటూ ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు.

## ఇసుక అక్రమ తవ్వకాల్లో అధికారుల చేతివాటం....

ఇసుక తవ్వకాలు గత కొన్ని సంవత్సరాల నుండి కూడా అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్న పట్టి కోని అధికారులు వారికి రావలసిన వాటాలు రాకపోవడంతో ఇప్పుడు ఇసుక అక్రమ రవాణా చేయనీయమని చెప్పడం సూచనీయమని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచారు కాబట్టి కోరుతున్నారు. అంతేకాకుండా లక్షణాచంద , సారంగాపూర్ మరికొన్ని మండల కేంద్రాల్లోని గ్రామాల లో ఉన్న వీడీసీ సభ్యులు ఇసుక అక్రమ రవాణాను ఆసరా చేసుకొని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు మండల వారిపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. కొంతమంది సర్పంచులు అవుతే వారే ఇసుక రీచులను వీడిసి సభ్యులతో వేలం పాటలో పాల్గొని ఇసుక అక్రమ రవాణాకు అండదండలుగా ఉన్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.



## గ్రామాలలో వీడీసీ సభ్యుల ఆగడాలు

గ్రామాలలో వీడీసీ సభ్యులు అంతా మాదే అన్నట్టుగా వ్యవహరిస్తూ ఇసుక రవాణాలోనూ మరియు మట్టి మొరం రవాణాలను ప్రోత్సహిస్తున్నారు. వాగులు ఉన్న గ్రామాల విడిసి సభ్యులు ఇసుక రవాణా చేసే వారితో భేరసారాలు కుదుర్చుకొని డబ్బులు మాట్లాడుకొని ఇసుకను రవాణా చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. మరి కొన్ని గ్రామాలలో గుట్టలని మొరం తరలించడానికి కూడా ప్రభుత్వానికి రావలసిన సొమ్మును వీడిసి సభ్యులే తీసుకుంటున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని మండల అధికారులు పోలీస్ శాఖ మరియు మైనింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా వీటన్నింటి పైన రెవెన్యూ మరియు పోలీస్ శాఖ మైనింగ్ అధికారులు దృష్టి సారించి అక్రమ మొరం మరియు ఇసుక రవాణా అరికట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామాలలోని వీడిసి సభ్యులను వారి యొక్క ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు.

## వాగులపై ప్రత్యేక నిగా"

ఇసుక ప్రధాన వనరుగా మారిన వాగులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు దీనికోసం గాను పోలీస్ నిఘా బృందాలు రంగంలోకి దించారు. కొన్ని ప్రధాన వాగుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటుచేసి నిఘాను విస్తృతం చేస్తున్నారు. వారం రోజుల నుంచి పోలీసులు ఆపరేషన్ సాండ్ ను చేపడుతున్నారు. అనూన్యంగా పోలీసుల దాడులను ఉధృతం చేయడంతో ఇసుక మాఫియా కకావికలమవుతుంది. చాలా వాగుల్లో ప్రత్యేకంగా ఇసుకనతోడే యంత్రాలను ఏర్పాటు చేసుకొని జెసిబి లతో తవ్వకాలు చేస్తూ అక్కడే శుద్ధి చేసి తరలిస్తున్నారు.

## పిడి యాక్ట్ రంగం సిద్ధం

ఇసుక స్మగ్లింగ్ ను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్న నేరస్తులపై పోలీసులు ఇక కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు సాధారణ కేసులతో సరిపెడుతున్న పోలీసులు ఇక ఏకంగా పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే వాగుల వారీగా ఇసుక దందాను యదేచ్చగా కొనసాగిస్తున్న వారందరి జాబితాను పోలీసులు సేకరించి వారి రోజు వారి కార్యకలాపాలపైగా సారిస్తున్నారు. దీన్ని ఆధారంగా తమ హెచ్చరికలను బేఖాతరు చేసి అన్ని ఇసుక దందాన కొనసాగించే వారిని ఉపేక్షించకుండా పిడి యాక్ట్ కేసులు పెట్టాలని ఎస్పీ నిర్ణయించారు. ప్రస్తుతం ఇసుక తవ్వకాల కారణంగా నదుల్లో సహజ ప్రవాహం తగ్గిపోవడం భూగర్భ జలాలు పడిపోతుండడం సీరియస్ అంశంగా మారింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కఠిన చర్యలు చేపడుతున్నారు.

## ఇసుక అక్రమ రవాణాను సహించం....

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో సహించం. ఇది ప్రభుత్వం ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా పర్యావరణనికి తీవ్రమైన హానిని కలిగిస్తుందని నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం భూగర్భ జలాల స్థాయి పడిపో వడం వంటి సమస్యలు ఉత్పన్న అవుతున్నాయని. ఈ అంశాన్ని అత్యంత సీరియస్గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నామని అన్నారు. అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తుల కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని అవసరమైతే వారిపై పిడి యాక్ట్ నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఇసుక రవాణా కాకుండా మొరం కోసం గుట్టలను తవ్వుతున్న గ్రామాలలోని వీడిసి సభ్యులపై కూడా ఇలాంటి చర్యలే తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా గుట్టలు ఎక్కువగా ఉన్న నిర్మల్ రూరల్ మరియు భైసా ప్రాంతాలలోని గుట్టలను కాపాడాలని కూడా జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# సమ సమానత్వ స్వాప్నికుడు పూలే

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 11.(లోకల్ గైడ్).సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాల, మహిళల, విముక్తి కోసం జీవితాంతం పోరాడిన సమ సమానత్వ స్వాప్నికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్ కొనియాడారు.శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాల ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పజ్జూరి స్వామి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యనే సమానత్వానికి ఆయుధంగా భావించి, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించిన తొలి సంస్కర్తలలో పూలే ప్రథముడు అని వారన్నారు.మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప దార్శనికుడు అన్నారు.అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడు, సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేయడంతో పాటు విద్య లేకపోతే విముక్తి లేదు అనే ఆయన ఆలోచన నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం అన్నారు. విద్య లేని వాడు వివేకం కోల్పోతాడు,వివేకం లేని వాడు అభివృద్ధికి దూరమవుతాడు అని నాడు పూలే చెప్పిన మాటలు నేటికీ మనందరికీ దిక్సూచి అన్నారు. కులం కన్నా మానవత్వం గొప్పదని, అక్షరం కన్నా గొప్ప ఆయుధం లేదని చాటిన సత్యశోధకుడు మహాత్మ పూలే ఆశయ సాధనే మన లక్ష్యం అన్నారు.పూలే బాటలో నడుస్తూ. విజ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు దువ్వ గీత, కే ఎన్ కుమార్,పందుల సైదులు,న్యాయవాదులు మాలే వెంకట్ రెడ్డి గిరి లింగయ్య గౌడ్,మంద నగేష్, బోనగిరి రవి, శ్రీనివాస చక్రవర్తి,బర్రె సైదులు,ఆవుల ప్రేమ్ సుందర్, బొమ్మరబోయిన వెంకన్న, సందే యాదయ్య,, సయ్యద్ అఫ్రోజ్, పిట్ట సతీష్,కార్తీక్, ఎంవిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పియం విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణి



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 లోకల్ గైడ్ :ఈ రోజు దిలావర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో విశ్వకర్మ లబ్దిదారులు శ్రీమతి కొండాపురం వనిత నర్సయ్య మరియు జంబుగ నవనీత నరేష్ మరియు తులసి భార్గవి లక్షణ్లకు కుట్టు మిషన్లను పంపిణి చేసిన సామ రాజేశ్వర్ రెడ్డి పియం విశ్వకర్మ యోజన నిర్మల్ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ మెంబర్ వారు మాట్లాడుతూ ఈ యొక్క పథకంలో జిల్లాలో దాదాపు 3500 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీగారు అంతరించి పోతున్న చేతి వృత్తులను తిరిగి లాబదాయకంగా మార్చాలనే తలంపుతో దాదాపు 16 రకాల చేతి వృత్తులవారికి అతి తక్కువ వడ్డీతో లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాలు అందించడం జరిగిందని మరియు పదిహేను వేల రూపాయల చేతి పనిముట్ల కిట్టును ఉచితంగా ఇవ్వడం జరిగిందని వారు వారి కుల వృత్తులను తిరిగి ప్రారంభించి సమాజంలో ఆర్థికంగా ఎదగాలని ఈ పథకం యొక్క ఉద్దేశం అని తెలపడం జరిగింది. కాల్వ గ్రామ లబ్దిదారులు మా కోసం ఇంతమంచి పథకాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక దన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో అయిండ్ల నర్సారెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు మరియు మండల నాయకులు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ లు పాల్గనడం జరిగింది.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్నను ప్రజా ప్రభుత్వం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 లోకల్ గైడ్ :రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్నను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి అన్నారు శనివారం మార్కెట్ యార్డులో రైతులకు టోకెన్లను జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించగా నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు.

# వైరా ,సోమవరం మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలి ప్రజల విజ్ఞప్తి




వైరా: లోకల్ గైడ్ :గ్రీన్ ఫీల్డ్ హై వే పై వైరా సోమవారం మధ్యనుండి భారీ వాహనాలను దేవరపల్లి( వైపు అనుమతిస్తున్నందున దేవరపల్లి నుండి వచ్చే వాహనాలు కూడా ఇక్కడే దిగి వైరా వచ్చి ఖమ్మం వైపు వెళుతున్నాయి.ఐతే ఇక్కడ దిగే వాహనాలు గ్రీన్ ఫీల్డ్ హై వే బ్రిడ్జి అడ్డం ఉండడం వల్ల వైరా నుండి మధిర వైపు కారు, లారీ,బైక్ ల పై వెళ్లే వారికి దగ్గరగా వెళ్ళే వరకూ కనిపించడం లేదు,ఇక్కడ పెద్ద ప్రమాదం జరిగే అవకాశం వున్నది కనుక ఇక్కడ ట్రాఫిక్ నియాత్రణ కొరకు ట్రాఫిక్ పోలీసులు,లేదా సిగ్నల్ ఏర్పాటు చేయాలి. లేదా కనీసం బ్రీడ్ అవతలి వైపు డివైడర్ పై బ్రిడ్జి అటు వైపు నుండి దిగే వాహనాలు ఇటు నుండి వెళ్ళే వారికి కనిపించడం కోసం పెద్ద మిర్రర్(కుంభాకార దర్పణం) ఏర్పాటు చేయాలి

## తప్పిపోయిన
## 4 ఏళ్ల చిన్నారి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

–గంటలలోనే స్పందించిన పఠాన్ చేరు పోలీసులు..ప్రశంసలు వెల్లువ

–చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లకు సీఐ అభినందనలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారిని పోలీసులు వేగంగా స్పందించి గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.శుక్రవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో పఠాన్ చేరు బస్టాండ్ ఆవరణలో ఒక చిన్నారి ఒంటరిగా తిరుగుతూ ఏడుస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆ పాపను పఠాన్ చేరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించారు. చిన్నారి వివరాలు సేకరించే క్రమంలో కానిస్టేబుల్ మహేందర్ యాదవ్, ఐటీ కోర్ కానిస్టేబుల్ రవి చాకచక్యంగా వ్యవహరించారు. పరిసర ప్రాంతాలలో విచారణ చేపట్టగా, ఆ చిన్నారి కజిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నట్లు సమాచారం లభించింది. ఈ ఆధారంగా వెంటనే చిన్నారి తల్లిదండ్రులను గుర్తించి వారికి సమాచారం అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న తల్లి అనితకు చిన్నారిని సురక్షితంగా అప్పగించారు. సకాలంలో స్పందించి చిన్నారి ఆచూకీ కనుగొన్న కానిస్టేబుల్ మహేందర్ యాదవ్, ఐటీ కోర్ కానిస్టేబుల్ రవిలను పఠాన్ చేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినాయక రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ బిడ్డను క్షేమంగా తిరిగి అప్పగించి నందుకు చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు చేరువగా
## పోలీసింగ్‌పై సీపీ డాక్టర్ ఎం. రమేష్ దిశానిర్దేశం

–నేర నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, సీసీ కెమెరాలపై ప్రత్యేక దృష్టి

–సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలకు ఆదేశాలు

–మహిళలు, పిల్లల భద్రతకు ప్రాధాన్యం..ప్రత్యేక బృందాల ఏర్పాటు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నేర నియంత్రణపై కీలక సమీక్షా సమావేశం సీపీ డాక్టర్ ఎం. రమేష్ నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో ఉన్నతాధి కారులు, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ విజిబుల్ పోలీసింగ్, ఫుట్ పెట్రోలింగ్‌ను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. 'ఎఫ్ఐఆర్ ఎట్ హోమ్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. రాబోయే బక్రీద్ పండుగల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాల విస్తరణపై దృష్టి సారించాలని, సెల్ ఫోన్ దొంగతనాలపై 'సిఈఐఆర్' పోర్టల్ వినియోగాన్ని పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ, డిజిటల్ మోసాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, అతివేగం, బైక్ రేసింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలపై నేరాల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని, మిస్సింగ్, కిడ్నాప్ కేసులలో ప్రత్యేక బృందాలు పనిచేయాల ని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా పెంచి అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. డ్రగ్స్ కేసులలో రాజీలేని వైఖరి అవలంబించాలని స్పష్టం చేశారు. అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించగా, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి సైబర్ నేరాలపై తక్షణ స్పందన, బ్యాంక్ డేటా విశ్లేషణపై దృష్టి పెట్టాలని చెప్పారు. కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి సాంకేతిక ఆధారాలతో నేర పరిశోధనను బలోపేతం చేయాలని సూచించారు. శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్.శ్రీనివాస్ కమ్యూనల్ అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ పార్కింగ్, వాహన దొంగతనాల నివారణపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ భవన నిర్మాణ కార్మికుల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి, సకాలంలో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని సీపీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, నైతిక స్థైర్యం పెంపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు డీసీపీలు, ఉన్నతాధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో
## సైబరాబాద్ పోలీసుల ప్రతిభ ప్రతిభావంతం

–తెలంగాణకు 'చార్మినార్ ట్రోఫీ'..వరుసగా మూడోసారి ఘన విజయం

–రాష్ట్రానికి వచ్చిన 12 పతకాలలో 6 పతకాలు సైబరాబాద్ పోలీసుల ఖాతాలో

–విజేతలను ఘనంగా సత్కరించిన సీపీ డాక్టర్ ఎం. రమేష్

–మెడల్ విజేతలకు ప్రత్యేక ఇంక్రిమెంట్ల ప్రకటన



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ (ఏఐపిడిఎం)లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అధికారులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం వరుసగా మూడోసారి 'చార్మినార్ ట్రోఫీ'ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. రాష్ట్రానికి వచ్చిన మొత్తం 12 పతకాలలో 6 పతకాలు (3 స్వర్ణ,1 రజత, 2 కాంస్య) సైబరాబాద్ పోలీసులే సాధించడం విశేషం. ఈ విజయాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ కమిషనరేట్ ఆడిటోరియంలో విజేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..సైబరాబాద్ యూనిట్‌లో ఉన్న అధికారుల ప్రతిభ, నిబద్ధత గర్వకారణమని తెలిపారు. విధుల నిర్వహణలో నిమగ్నమై ఉండి కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం వారి కృషి, సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. కమిషనరేట్ తరపున ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యా యని చెప్పారు. మెడల్ విజేతలకు ప్రోత్సాహకంగా గోల్డ్ మెడల్ సాధించిన వారికి మూడు ఇంక్రిమెంట్లు, సిల్వర్ మెడల్ విజేతలకు రెండు ఇంక్రిమెంట్లు, బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి ఒక ఇంక్రిమెంట్ అందజేస్తామని సీపీ ప్రకటించారు. ఈ పోటీలలో పలు విభాగాలలో సైబరాబాద్ సిబ్బంది విశేషంగా రాణించారు. పి. జయప్రకాశ్ గౌడ్ (ఎస్ఐపీ) మెడికో-లీగల్ ఓరల్ విభాగంలో రజత పతకం, కె.రాధిక యాదవ్ (ఎస్ఐపీ) అదే విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఎం.వి.ఎస్.ఎన్.రెడ్డి (ఏఆర్ఎస్ఐ) కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో స్వర్ణ పతకం, ఎం.దేవేంద్ర ప్రసాద్ (ఏఆర్‌హెచ్‌సీ) వీడియోగ్రఫీలో స్వర్ణ పతకం, ఆర్. దివాకర్ రెడ్డి (ఏఆర్‌పీసీ) యాంటీ సాబోటాజ్ చెక్ విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకున్నారు. టీ.సురేష్ (ఏఆర్‌పీసీ) కూడా వీడియోగ్రఫీ విభాగంలో పతకం సాధించారు. అదనంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆర్.ప్రేమ్ సాగర్ (ఎస్ఐపీ) 'సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్' విభాగంలో ఓవరాల్ రన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకోవడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం
# జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే ..

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



లోకల్ గైడ్, ఖమ్మం:వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టఖమ్మంసామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,'నేడు మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని



గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు.వెనుకబడిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి వర్గానికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సైంటిఫిక్ గా ప్రూవ్ చేసి పూర్తి చిత్తశుద్ధితో ప్రయత్నించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని, బీసీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ'కుల వివక్ష లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు. ఆ కాలంలోనే మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని గుర్తుచేశారు.పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల
## స్పెషల్ డ్రైవ్..హెల్మెట్ నిబంధనలపై కఠిన చర్యలు

–రెండు రోజులలో వేలాది చలానాలు..నిర్లక్ష్య డ్రైవర్లపై చర్యలు

–హెల్మెట్ స్ట్రాప్ తప్పనిసరి..భద్రతపై అవగాహన కార్యక్రమం

–నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు పోలీసుల అభినందనలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్, హెల్మెట్ స్ట్రాప్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఎం.రమేష్,ఆదేశాల మేరకు, ఏప్రిల్ 9,10 తేదీలలో రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రంజన్ రతన్ కుమార్, అదనపు డీసీపీ హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పెద్ద ఎత్తున చలానాలు విధించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారికి మొత్తం 3,072 చలానాలు, అలాగే హెల్మెట్ స్ట్రాప్ లేకుండా నడిపిన వారికి 173 చలానాలు జారీ చేశారు. ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు హెల్మెట్‌తో పాటు స్ట్రాప్ ధరించడం ఎంత ముఖ్యమో వాహనదారులకు పోలీసులు వివరించారు. అందరూ తప్పనిసరిగా హెల్మెట్, స్ట్రాప్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. అదేవిధంగా, నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, స్ట్రాప్‌తో వాహనాలు నడుపుతున్న వారిని ట్రాఫిక్ పోలీసులు అభినందించారు.

## బాలకృష్ణ దేవరకొండ ఆధ్వర్యంలో
## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

–దేవరకొండ బాలకృష్ణ సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా బైక్ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, సామాజిక చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 14 తేదీన సాయంత్రం 3:30 గంటలకు సైబరాబాద్ లోని గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంభమవు తుంది. మొదటగా సాయంత్రం 3:30 గంటల నుండి 6:00 గంటల వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ ఆలోచనల ను ప్రజలలోకి తీసుకెళ్లనున్నారు. తదుపరి సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు జేబీఎం కాలనీ ప్రవేశ ద్వారం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇందులో పాటలు, నృత్యాలు, నాటికలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకుంటారు. ఆ తర్వాత రాత్రి 7:30 గంటల నుండి 9:00 గంటల వరకు ప్రముఖుల ప్రసంగాలు నిర్వహించబడతాయి. సమాజంలోని ప్రముఖులు, ఆలోచనాపరులు అంబేద్కర్ ఆలోచనలను, ఆయన చేసిన సేవలను వివరిస్తారు. ఈ కార్యక్రమం గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడలోని జేబీఎం కాలనీ ఎంట్రన్స్ వద్ద జరుగుతుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వానించారు. నిర్వాహకులు: బాలకృష్ణ దేవరకొండ, ఎం.ఫార్మ్ (ఎల్ఎల్‌బీ) అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# పేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...
# రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార
# పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ఏదులాపురం మున్సిపాలిటి అభివృద్ధికి 58 కోట్ల 95 లక్షలు

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



ఏదులాపురం, ఏప్రిల్ -11:లోకల్ గైడ్ :ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజల సంక్షేమం, అభివృద్ధి మాత్రమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయాలకు తావు లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్‌లో ఖమ్మంవరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వయా (ఆటో నగర్) వరకు 4 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో 64 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మంది లబ్ధిదారులకు 70 లక్షల 42 వేల విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మునిసిపాలిటీ 30 డివిజన్ లలో సుమారు 4 కోట్ల 50 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏదులాపురం మునిసిపాలిటీలో మొత్తం 58 కోట్ల 95 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలన మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇళ్లను మంజూరు చేసిందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడతను కొద్ది రోజుల్లోనే ఇస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేశామని, రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళల కోసం ప్రతి సంవత్సరం 23 నుండి 24 వేల కోట్ల వరకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 73 వేల ఉద్యోగాలు ఇచ్చామని, విద్య, ఆరోగ్య రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మునిసిపాలిటీ పాలక వర్గం ఏర్పడి కేవలం రెండు నెలలు మాత్రమే అయినప్పటికీ, దానిని అన్ని వసతులతో కూడిన అభివృద్ధి చెందిన మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శరత్ సాహితీ కళా స్రవంతి 26వ వార్షికోత్సవం సందర్భంగా సాహిత్య పురస్కారం ప్రకటన




కరీంనగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శరత్ సాహితీ కళా స్రవంతి, కరీంనగర్ సంస్థ 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను "సబ్బని నాగమ్మమల్లేశం స్మారక సాహిత్య పురస్కారంను ప్రదానం చేయాలని సంస్థ కార్యవర్గం నిర్ణయించింది. ఈ పురస్కారాన్ని సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు రచించిన "నెమలి కన్నులు" ఆత్మకథకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతకు రూ.10,116 నగదు బహుమతితో పాటు సన్మాన పత్రం అందజేయబడుతుంది. ఈ సన్మాన కార్యక్రమం మే 2026 రెండవ వారంలో కరీంనగర్ నగరపాలక సంస్థ 6వ డివిజన్ బొమ్మకల్ ప్రాంతంలో నిర్వహించబడుతుంది. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు కు సంస్థ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సబ్బని లక్ష్మీనారాయణ అధ్యక్షులు, సంకేపల్లి నాగేంద్ర శర్మ ప్రధాన కార్యదర్శి, శరత్ సాహితీ కళా స్రవంతి, కరీంనగర్

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**-విద్యార్థులకు పండ్లు, స్టేషనరీ పంపిణీ, పూలే ఆలోచనలను కొనసాగించాలి..రామస్వామి యాదవ్**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 11 శనివారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలను న్యూ గుడ్ షెఫర్డ్ స్కూల్ చందానగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, పెన్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. కన్వీనర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..పూలే గొప్ప సామాజిక తత్త్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని, ముఖ్యంగా బహుజనులు, మహిళలకు విద్య అందించాలనే లక్ష్యంతో పూలే కృషి చేశారని పేర్కొన్నారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే బాలికల విద్యకు కృషి చేసిన తొలి మహిళా అధ్యాపకురాలిగా నిలిచారని, తొలి బాలికా పాఠశాలను స్థాపించిన ఘనత పూలేకే దక్కిందన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించి, బాల్య వివాహాలను వ్యతిరేకించిన మహానుభావుడని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ లభించాలని పూలే ఆకాంక్షించారని, సామాజిక ప్రజాస్వామ్యం అవసరాన్ని దేశానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. పూలేను తన గురువుగా భావించిన అంబేద్కర్ ఆయన సేవలను ప్రశంసించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ, అసోసియేషన్ సభ్యులు మల్లేష్, కొక్కుల జనార్దన్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్, సింగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్‌లో హిందూ సమ్మేళనం నూతన కమిటీ ఏర్పాటు

**-మే 2న హిందూ సమ్మేళనం విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు**

**-హఫీజ్‌పేట్‌లో హిందూ సమ్మేళనం నూతన కమిటీ ఎన్నిక**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ పరిధిలో హిందూ సమ్మేళనం నూతన కమిటీని ఆర్ఎస్ఎస్ ప్రముఖ డాక్టర్ భూషణ్ జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా ఎం.ఆచార్య, గౌరవాధ్యక్షులుగా నరహరి పటేల్, కార్యదర్శిగా బోయిని మహేశ్ యాదవ్, గౌరవ సలహాదారుడిగా బాలింగి యాదగిరి గౌడ్ నియమితులయ్యారు. సహాయ కార్యదర్శులుగా మనోజ్ యాదవ్, నవీన్, ఉపాధ్యక్షులుగా సాయి, కంకమామిడి వెంకటేశ్వర్ గౌడ్, వాసు, నరేంద్ర గౌడ్, కోశాధికారిగా కుమ్మరి శ్రీశైలం, సహ కోశాధికారిగా మన్నె వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. మహిళా సమితి బాధ్యతలను సురేఖ, క్రీడా విభాగాన్ని వినోద్, కుమ్మరి జితేందర్ నిర్వహించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా గౌతమ్ గౌడ్, రామకృష్ణ పటేల్, నిమ్మల శేఖర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బోయిని వెంకటేష్ యాదవ్, బోయిని కృష్ణ యాదవ్, కుమ్మరి వెంకటేష్, దేవి, మల్లికార్జున్ గౌడ్, అశోక్ నాయి, రవి ముదిరాజ్, విజయ్, కృష్ణ, ప్రవీణ్ ముదిరాజ్, ఆంజనేయులు చౌదరి, నరేష్, రాజా తదితరులను ఎంపిక చేశారు. ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో మే 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. హఫీజ్‌పేట్ ప్రాంతంలోని హిందువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ వైపు పెరుగుతున్న ప్రజా విశ్వాసం

**-గోపీనగర్, సుదర్శన్ నగర్ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు**

**-రవి యాదవ్ సమక్షంలో ఘనంగా నిర్వహించిన చేరికలు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గోపీనగర్, సుదర్శన్ నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ చేరిక కార్యక్రమం భీమేష్, గౌతమ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మారబోయిన రవి యాదవ్, పార్టీలో చేరిన నూతన సభ్యులకు పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ఆ విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే.ఎన్. రాములు, సురేష్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సత్య నారాయణ, రాజు చారి, బల్ రాజ్, కిట్టు, అజయ్ కుమార్ గౌడ్, నరేష్, పవన్, శ్రీకాంత్, పునీత్, అజయ్, సాయితేజ, అబ్దుల్, శివ, అనీష్, నగేష్, సాయికుమార్, సాయి కమల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

**-విద్య ప్రాధాన్యతను గుర్తుచేసిన మిరియాల రాఘవరావు**

**-సమానత్వ సమాజం కోసం పూలే ఆశయాల సాధన అవసరం మిరియాల ప్రీతం**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సామాజిక సంస్కర్త, విద్యా ఉద్యమ కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బిల్డర్స్ వెస్ట్ జోన్ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల రాఘవరావు, ప్రీతం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు, వివేకం లేనివాడు పురోగతిని కోల్పోతాడు" అనే పూలే సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా యువత విద్యపై దృష్టి పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హరీష్ రావు ఘన నివాళులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11:సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసివెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, విద్యా అభివృద్ధి కోసం పూలే గారు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పూలే అభిమానులు పాల్గొని మహనీయుని ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(లోకల్ గైడ్):శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రత్న కళ్యాణి మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, డీఈవో భోజన్న, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే .. భారత సామాజిక ప్రజాస్వామ్యానికి మూలపురుషుడు

-మహాత్మా జ్యోతిరావు పూలే..హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత సామాజిక సమానత్వ పోరాటానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పేర్కొన్నారు. పూలే 199వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ..కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్యకు ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహాను భావుడు పూలే అని అన్నారు. సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన కృషి భారత సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ప్రస్తుత కాలంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికమని, సమాజంలో సమానత్వం సాధించాలంటే ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా బంధారపు నర్సయ్య గౌడ్ నియామకం

**-తీన్మార్ మల్లన్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న నర్సయ్య గౌడ్**

**-పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నేతల ఆకాంక్ష**

**బండారి రమేష్ యాదవ్, పటేల్ కృష్ణ అభినందనలు, శుభాకాంక్షలు**




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్ పి)లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా కొనసాగుతున్న బంధారపు నర్సయ్య గౌడ్, తాజాగా అదనంగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ నియామకం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. పార్టీ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమకు గుర్తింపుగా ఈ బాధ్యతలు అప్పగించబడినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నర్సయ్య గౌడ్ నాయకత్వంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నేతలు పటేల్ కృష్ణ, నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బందరి రమేష్ యాదవ్ పటేల్ కృష్ణ శేరిలింగంపల్లి నాయకులు నర్సయ్య గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కొత్త బాధ్యతలలో విజయవంతంగా ముందుకు సాగాలని, పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## భారత సామాజిక ప్రజాస్వామ్యానికి మూలపురుషుడు

-మహాత్మా జ్యోతిరావు పూలే..హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత సామాజిక సమానత్వ పోరాటానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పేర్కొన్నారు. పూలే 199వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ..కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్యకు ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహాను భావుడు పూలే అని అన్నారు. సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన కృషి భారత సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ప్రస్తుత కాలంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికమని, సమాజంలో సమానత్వం సాధించాలంటే ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు

## టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 11. (లోకల్ గైడ్).మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఎల్వీ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి , గడియారం సెంటర్లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పూలే సుమారు 170 సంవత్సరాలనుండి ఈ సంఘం కోసం, సమ సమాజ స్థాపన కోసం, మహిళల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారు. బడుగుల బలహీన వర్గాలు,మహిళలు విద్య ఉంటేనే అభివృద్ధి చెందుతారానే ఉద్దేశంతో తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి పాఠశాలలు స్థాపించి విద్యాభివృద్ధి కోసం, చైతన్యం కోసం ఎంతో కృషి చేసిన మహా నాయకుడు అన్నారు.అటువంటి మహానాయకుడి స్ఫూర్తితో అంబేద్కర్ ,పెరియార్ రామస్వామి ,జగజీవన్ రామ్ లాంటి మహామహులు ఈనాడు బడుగు బలహీన వర్గాల కోసం అనేక రకాలుగా వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. అందులో భాగంగానే ఆనాడు ఎన్ టి రామారావు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో పెట్టుబడిదారుల పాలన నడుస్తున్న సందర్భంలో బడుగు బలహీన వర్గాల కోసం, సామాజికంగా రాజకీయంగా వారు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చారు. పూలే ఆశయ సాధన కోసం రాజకీయాల్లో 33% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ చైతన్యం కల్పించింది, రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత స్థాయికి చేరాలని తెలుగుదేశం పార్టీ కృషి చేయడం జరిగింది. అదేవిధంగా చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో ఈనాటి వరకు కూడా బడుగు బలహీన వర్గాల వారి కోసం నిరంతరం కృషి చేస్తూ అనేక రంగాల్లో సామాజిక రాజకీయ రంగాల్లో, బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో అభివృద్ధికి కృషి చేశారన్నారు .ఆ రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ జ్యోతిరావు పూలే ఆశయ సాధనల కోసం కృషి చేస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రతి కార్యకర్త నాయకుడు ఆయన ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేస్తున్నరు.ఈ కార్యక్రమం లో కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, గంగాధర్ స్వరాజ్, గోవిందు బాలరాజు, దాడి మధుసూదన్ రెడ్డి, ఆరేళ్ల కొండలు, వీర్ల పరమేష్, చిందాల సంపత్, మహేశ్వరం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11, 2026 ఆదిలాబాద్ 13 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం గిరిజన రైతులకు పట్టాల పంపిణీ

ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 11(లోకల్ గైడ్).ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పల్సిబి తండాకు చెందిన గిరిజన రైతుల 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో సమస్యను వేగంగా పరిష్కరించి, రైతులకు భూ పట్టాలు అందజేశారు.ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు, సర్వే నంబర్లలో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా పల్సిబి తండాకు చెందిన సుమారు 9 మంది ఎస్టీ రైతులు దశాబ్దకాలంగా పట్టాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో కూడా వారు వెనుకబడ్డారు.రైతులు తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగానే, ఆయన వెంటనే స్పందించి సీసీఎల్ఏ అధికారులతో సమన్వయం చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యవేక్షణలో రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టి సమస్యను కొలిక్కి తెచ్చింది.ఈ పరిష్కారంలో భాగంగా మొత్తం 30 ఎకరాల భూమిని అర్హులైన రైతులకు కేటాయించారు. 9 మంది రైతులకు వారి సాగు విస్తీర్ణం ఆధారంగా 2 నుండి 3 ఎకరాల వరకు పట్టాలు కలెక్టర్ స్వయంగా అందజేశారు.పట్టాలు అందుకున్న రైతులు శనివారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తమ దీర్ఘకాల సమస్యను పరిష్కరించినందుకు ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంఆర్ఓ రాజ్‌మోహన్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలి..



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (లోకల్ గైడ్):ఖానాపూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుండి మక్కలు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ఖానాపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే గారిని రైతుల పక్షాన ఖానాపూర్ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులు ఎంతో కష్టపడి పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ఇబ్బంది ఉంది కావున వెంటనే రైతులకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ రైతులకు రుణమాఫీ విషయంలో అన్యాయం జరిగిందని మరియు రైతు భరోసా పూర్తి స్థాయిలో లేకుండా పోయింది కౌలు రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్న సర్కారు కనీసం పండించిన పంట కూడా కొనక రైతులకు అన్యాయం చేస్తుంది అని బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ అన్నారు ఇప్పటికైనా తక్షణమే ఖానాపూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్న ధాన్యపు ప్రతి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతాంగం తో కలిసి ఖానాపూర్ మార్కెట్ యార్డ్ ముట్టడించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉపసర్పంచ్ కాలేరి విలాస్,మండల ప్రధానకార్యదర్శి బట్టు వరుణ్,కార్యదర్శి కాలేరి రాజేందర్,కొప్పుల భీమేష్,సింగం వెంకటేష్,నెరేళ్ల రాజేందర్,వొడ్నిల బుచ్చన్న,రామగిరి రాజు,రాజు డాక్టర్,పవన్,తిరుమల్,మహేష్,నర్సయ్య,భూమన్న,రాజేశ్వర్ తదితరులు ఉన్నారు

## సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 11 .(లోకల్ గైడ్)సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ సాధన కోసం కృషి చేసిన ఆశాజ్యోతి సామాజిక అంతరాలు లేని సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించి గొప్ప మానవతావాది భారతదేశంలో స్త్రీ విద్యావ్యాప్తికై విశేషమైన కృషి సల్పి సమాజంలోని కులపారమైన వివక్షతను మరియు అన్యాయాలు రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్ మేడి యాదయ్య మర్రి గణేష్ రాసబోయిన మహేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# జ్యోతి బా పూలే అడుగు జాడల్లో నడవాలి

అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట ఏప్రిల్ 11:(లోకల్ గైడ్).మహాత్మా జ్యోతి బా పూలే అడుగు జాడల్లో మనమంతా నడవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలు పునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈవేడుకలకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి బా పూలె జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూలే సామాజిక సంస్కర్తగా, సమానత్వానికి చేసిన సేవ లను స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటు న్నామన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో పూలే ఒకరని,కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మర ణీయమని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమా జ అభివృద్ధికి కృషి చేయాల ని కోరారు.ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఉద్యోగులు ముస్తఫా, శివ, పూజారి, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, నిర్మలా, రాజేశ్వరి, యాదయ్య, రజక సంఘం నాయకులు మడి వాల్ కృష్ణా,వివిధ కుల సంఘాల నాయకులు, బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ నీ అవమానించడం అమానుషం బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఏప్రిల్ 11: ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా ఒక మహిళా ఎంపీ డి కే అరుణ ను అవమానించడం అమానుషం అని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అమరిచింతలో అమృత్ పథకం నిధులతో జరిగే అభివృద్ధి కార్యక్రమా నికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి వాకిటి శ్రీహరి ప్రోటోకాల్ పాటించక పోవడాన్ని తీవ్రంగాఖండిస్తున్నమన్నారు.ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యురాలు గా నారాయణ పేట,ఆత్మకూరు, అమరచిం త, మక్తల్ మున్సిపాలిటీలకు ఎంపీ అమృత్ పథకం కింద నిధు లు మంజూరు చేయిం చడం జరిగిందన్నారు. ప్రోటోకాల్ కి విరుద్ధంగా మహిళా పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణమ్మ కు సమాచారం ఇవ్వకుండా స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపనలు చెయ్యడం సిగ్గు చేటు అని అన్నారు.ప్రతి అధికారిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులుగా మా ఎంపి అరుణమ్మను, బీజేపీ ప్రజాప్రతినిధులకు తప్పక ఆహ్వానం అందించా లనీ డిమాండ్ చేశారు.అలా కాకుండా ఎంపీ అరుణమ్మ ను అడ్డుకుంటామని ఎవరిని బెదిరిస్తున్నారనీ ప్రశ్నించారు.ఎంపీ అనుక్షణం ఈప్రాంత అభివృద్ధి కోసం తపించే నాయకురాలనీ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం ప్రజలకు చేరవే యడం మా బాధ్యత దీనికి తగ్గట్టుగా ఈప్రాంతాలోని అన్ని గ్రామాలకు అరుణమ్మ వెళ్లడం జరుగుతుందన్నారు.ఇలాంటి మహిళా ఎంపీ అరుణమ్మను మీరు ప్రోటోకా ల్ పాటించకుండా అవమాని స్తున్నారనీ అన్నారు. అభివృ ద్దే లక్ష్యంగా పని చేసే వ్యక్తి అరుణమ్మ ను అవమానిస్తూ ఇచ్చిన హామీలు అమలును చేయలేక రాష్ట్రం ప్రభుత్వం గారడీలు చేస్తుందనీ విమ ర్శించారు.మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తె ఎక్కడికక్కడ అడ్డుకుం టామని హెచ్చరించారు.

# పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

ఎచ్ ఎం భారతీ



నారాయణపేట ఏప్రిల్ 11:(లోకల్ గైడ్).మహాత్మ జ్యోతి రావు పూలే జీవితాన్ని ఆదర్శంగా ఆదర్శంగా తీసుకోవాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతీ అన్నారు.శనివారం పాఠశాలలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం భారతి మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహి ళోద్ధరణకు కృషి చేసాడ న్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచ రులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశా డనీ తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని అతను అతని భార్య సావి త్రిబాయిఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గద ర్శకులు అయ్యారని అన్నారు. పూలే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్య ను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను1848లో పూణేలో ప్రారంభించాడనీ తెలిపారు.అంతేకాకుండా వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడనీ తెలిపారు.భారతదేశ బాలి కల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు మధుసూదన్ రావు భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ ప్రతాప్ మంగళ నిర్మల శశిరేఖ శిరీష శ్రీదేవి రఘురాం రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ చౌడేశ్వరిమాతకుంభోత్సవ కరపత్రాలు విడుదల.



నారాయణపేట ఏప్రిల్ 11:(లోకల్ గైడ్).నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం దేవాంగ సమా జం ఆధ్వర్యంలో లోక కళ్యా ణార్థం శ్రీ చౌడేశ్వరి మాతకు కుంభోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం నిర్వాకులు కరపత్రాలు విడుదలచేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ ఈనెల 26 ఆదివారం నూతన మహాగణపతి ప్రతిష్టాపన,27 న సోమ వారం సామూహిక కుంకు మార్చన, కలశ ఊరేగింపు 28న మంగళవారం కుంభో త్సవ కార్యక్రమం పురంద రులచే విశేష కార్యక్రమం అన్న ప్రసాద వితరణ భజన జాగరణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. వేడుకలకుదేవాంగ సమాజం సభ్యులుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చౌడేశ్వరి దేవి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

## పీఎం సంసద్ ఖేల్ క్రీడలను విజయవంతం చేయాలి.

బిజెపి అధ్యక్షులు



నారాయణ పేట ఏప్రిల్ 11(లోకల్ గైడ్).ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా కార్యక్రమా న్ని విజయవంతం చేయాల ని మాగనూర్ మండల బిజెపి అధ్యక్షులు జయానంద్ రెడ్డి,కృష్ణ మండల బిజెపి అధ్యక్షుడు నల్లె నర్సప్పలు అన్నారు, శనివారం రోజు కృష్ణ మండ ల కేంద్రంలో క్షీరలింగేశ్వర స్వామి మైదానంలో ఈనెల 15న ఉదయం 8 గంటల నుండి నిర్వహించే క్రికెట్, కబడ్డీ కోకో వాలీబాల్ రన్నిం గ్ పోటీలకు మైదానాన్ని పరి శీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని యువతి యువకుల లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఈ క్రీడలునిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువతి యువకులు, క్రీడాభి మానులు పాల్గొనలని పిలు పునిచ్చారు.ఈ క్రీడా పోటీల ను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయి లో నిర్వహిస్తామని తెలిపా రు. ఈ సదవకాశాన్ని ఉమ్మ డి మండల యువతీ యువ కులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు క్రీడలో పాల్గొనాలనుకునే యువతి యువకులు నిర్వాహకులు రాకేష్ శర్మ9010096659 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు,ఈ కార్యక్రమం లో మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్ శర్మ, పిడి భీమ్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ నాగేంద్ర, బిజెపి జిల్లా నాయకులు మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర సీనియర్ నాయకులు కిష్టప్ప మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# బీసీ ధర్మదీక్షకు బీసీ ఐక్యవేదిక పూర్తి మద్దతు

-బోడ రామచంద్ర యాదవ్ ఆమరణ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావం

-బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి..భేరి రామచందర్ యాదవ్



మంగళగిరి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం పూలే భవన్‌లో ఈ నెల 11వ తేదీన చేపట్టిన బీసీ ధర్మదీక్షకు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీలకు రక్షణ చట్టం అమలు, 1000 ఎకరాల భూమి కేటాయింపు, నిధులుఉద్యోగాలశ్రీశీ న్యాయ భాగస్వామ్యం, స్థానిక సంస్థలు, చట్టసభలశ్రీశీ 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో బోడ రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, పల్నాడు వెంకటేష్ యాదవ్, బిల్డర్ రమణ యాదవ్, కృష్ణ గౌడ్, రమేష్ పద్మశాలి, పాములేటి యాదవ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు కిషోర్, రజక సంఘం కిరణ్, తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 11) ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.శనివారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్లోప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్నఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తేనింగ్ డే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగాజిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మందుల కొనుగోలు సమయంలో క్యూ ఆర్ కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహ రావు. విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

# ఆర్టిజన్లను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్టిజన్లు ఆగ్రహం

-నాలుగో రోజు కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె

-ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్

-సమస్యలు పరిష్కరించ కుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం పై విమర్శలు




కుకట్‌పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ)‘ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. కుకట్‌పల్లి డివిజన్ పరిధిలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు కొనసాగుతున్న ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టిజెన్లు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ కార్మికుల హక్కులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్చలు ప్రారంభించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పలువురు కార్మిక నాయకులు, ఆర్టిజన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నేతృత్వం శరవేగంగా మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధి

కేంద్రప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట ఏప్రిల్ 11(లోకల్ గైడ్).:దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అయ్యాక మౌలిక సదుపాయాల రంగం శరవేషంగా అభివృద్ధి చెందుతున్నదని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2014కు ముందు, ప్రస్తుత పరిస్థితులకు మధ్య ఉన్న స్పష్టమైన వ్యత్యాసమే సుపరిపాలనకు నిదర్శనం అన్నారు.జాతీయ రహదారులు 60 శాతం వృద్ధి చెందాయని,హైస్పీడ్ కారిడార్లు 3181శాతం వృద్ధి చెందాయని అన్నారు.విమానాశ్రయాలు 121శాతం cమెట్రో నెట్‌వర్క్ 341శాతం వృద్ధి చెందిందన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ గ్రామానికి రహదారుల సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఇదే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు నిదర్శనం అన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంటీజీఐసీ - ఇంటింటా ఇన్నోవేటర్

స్థానిక ఆవిష్కర్తలకు, వ్యవస్థాపకులకు మార్గదర్శకత్వం అందిస్తూ నల్గొండలో టీజీఐసీ 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (ఏప్రిల్ 11) (లోకల్ గైడ్). వికేంద్రీకృత మద్దతు ద్వారా గ్రామీణ ప్రతిభకు సాధికారత కల్పిస్తూ, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) ఏప్రిల్ 11, 2026న నల్గొండలోని ఐటీ టవర్‌లో 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. నల్గొండ, యాదాద్రి , సూర్యాపేట జిల్లాల స్థానిక పారిశ్రామికవేత్తలకు, రాజధాని నగరంలోని అగ్రశ్రేణి అంకుర సంస్థల (స్టార్టప్) వ్యవస్థకు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని కల్పిస్తూ ఈ చొరవ ఒక కీలక వారధిగా నిలిచింది. సంస్థాగత మద్దతును గ్రామీణ స్థాయి సృజనాత్మకతతో జోడించడం ద్వారా, ఈ కార్యక్రమం నల్గొండ, యాదాద్రి , సూర్యాపేట ప్రాంతాలకు చెందిన 60 మందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారాలు గ్రామీణ ఆవిష్కర్తలను ఆకర్షించింది.ఈ కార్యక్రమాన్ని టీజీఐసీ సీఈఓ మెరాజ్ ఫహీమ్ వారి బృందంనడిపించగా... నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. నల్గొండ, యాదాద్రి , సూర్యాపేట నుండి తరలివచ్చిన వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిధుల సమీకరణ, వ్యాపార విస్తరణ, నమూనాల రూపకల్పన (ప్రోటోటైపింగ్), ఆలోచనల నిర్ధారణ , మార్కెటింగ్ వంటి అంశాలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఆవిష్కర్తలు,



వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలు, నూతన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు... హైదరాబాద్‌లోని రాష్ట్ర అంకుర పరిశ్రమల వ్యవస్థ నుండి వచ్చిన 12 మంది మార్గదర్శకులను (మెంటార్లను) కలిశారు. వ్యవసాయ, ఆరోగ్య, జీవనోపాధి తదితర రంగాల్లో వారి ఆలోచనలను పరిశీలించిన నిపుణులు, తగిన సూచనలు , సలహాలను అందించారు. మంచి ఆలోచనలు ఉన్నవారు హైదరాబాద్‌కు దూరంగా ఉన్నామనే కారణంతో వెనుకబడకూడదన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయిలో మార్గదర్శకత్వం అందించడం ప్రభుత్వ సహకారాన్ని నేరుగా అందించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మూలకు అంకుర సంస్కృతిని తీసుకెళ్లాలని టీజీఐసీ లక్ష్యంగా పెట్టుకుంది.“ఆలోచనలు అనేకం ఉన్నా, వాటిని ఆచరణలోకి తెచ్చే స్పష్టత సమస్య యొక్క తీవ్రతను గుర్తించడమే అసలైన విజయం. నల్గొండ ఒక విద్యా కేంద్రంగా మారుతున్న తరుణంలో, ఇక్కడి యువతకు అవసరమైన భరోసాను నిలకడైన తోడ్పాటును అందించడానికి ‘టీజీఐసీ‘ తమ కేంద్రాన్ని ఐటీ టవర్‌లో ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను.“ బడుగు చంద్రశేఖర్. జిల్లా కలెక్టర్, నల్గొండ.“తెలంగాణ టెక్ హబ్‌లలో లాగే మన జిల్లాల్లోనూ ఆవిష్కరణల నాడి బలంగా ఉందని నల్గొండ నిరూపించింది“ అని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈఓ మెరాజ్ ఫహీమ్ అన్నారు. “సాంప్రదాయ జ్ఞానం, ఆధునిక పరిష్కారాల మేళవింపును ఇక్కడ చూశాం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ కృషికి, ప్రభుత్వ మద్దతుకు మధ్య దూరాన్ని తగ్గిస్తున్నాం. స్థానిక ఆవిష్కర్తలకు చేయూతనిస్తే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉండి, వికేంద్రీకృత ఆర్థిక భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఇన్నోవేషన్ పంచాయత్ నిరూపిస్తోంది.“ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం లభించింది. సాంకేతిక సమస్యల పరిష్కారం నుండి వ్యాపారాన్ని ఎలా విస్తరించాలనే అంశాలపై వారు అవగాహన పొందారు. వ్యవసాయ రంగంలో కొత్త పరికరాల నుండి పర్యావరణహిత ఇంధన వనరుల వరకు విభిన్నమైన ఆలోచనలను ఆవిష్కర్తలు ప్రదర్శించారు.

## తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించి:

తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ అనేది రాష్ట్ర ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ల శాఖ ద్వారా స్థాపించబడిన ఒక చొరవ. రాష్ట్ర నూతన ఆవిష్కరణల విధానం (స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ) కింద 2017లో రూపొందించబడిన ఈ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్... రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో ఆవిష్కర్తలు, అంకుర సంస్థలు మరియు వ్యవస్థాపకులను పరోక్ష ఉత్ప్రేరకాలుగా మార్చే సమగ్ర విధానంతో, విభిన్నమైన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థకు ఇది మద్దతునిస్తుంది.

## సిద్దిపేట సురక్ష నేత్ర లో భాగంగా గ్రామాల్లో సీసీటీవీ ఏర్పాటు కీలకం:అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11:సిద్దిపేట జిల్లాలో భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ మేరకు రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నంగునూరు మండలంలోని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులతో శనివారం సి.సి.టి.వి అవగాహన సదస్సు




నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, రష్మి పెరుమాళ్ చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, ముఖ్యంగా ప్రవేశనిష్క్రమణ మార్గాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాలు తగ్గడంతో పాటు, ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను త్వరగా గుర్తించి పట్టుకోవడానికి అవి 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని, గ్రామ రక్షణ కోసం సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసిపి రవీందర్, రూరల్ సిఐ శ్రీను, రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి, రాజగోపాల్‌పేట్ ఎస్సై వివేక్, నంగునూరు మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**కావడిగుండ్లలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు**




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కావడిగుండ్ల సెంటర్‌లో సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు మంచినీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూవి వేసవి తాపం దృష్ట్యా ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా నిత్యం మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కణితి జగ్గయ్య, మడకం రాజులు, కంగాల గంగరాజు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది ఆచార్య ఐఐటి అకాడమీ



మ్యాథ్స్ సజ్జల వినోబారెడ్డి -

మిర్యాలగూడ ఏప్రిల్ 11 (లోకల్ గైడ్ తెలంగాణ ) నేటి ఇంటర్మీడియట్ ఫలితాలను చూసి విద్యార్థినీ విద్యార్థులకు ఎవరు కూడా ఒత్తిడికి, అసంతృప్తికి, భయాందోళనలకు గురికావద్దని ఆచార్య ఐఐటి అకాడమీ వ్యవస్థాపకులు మాథ్స్ వినోబారెడ్డి అన్నారు.సప్లమెంటరీ వారిని కూడా షార్ట్ టర్మ్ కోచింగ్ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని,తక్కువ మార్కులు వచ్చిన వారిని ఎక్కువ మార్కులు వచ్చే విధంగా తయారుచేసి ,ఎంతో మంది విద్యార్థులను జీరో టు హీరోలుగా మార్చే బాధ్యతను ఆచార్య ఐఐటీ అకాడమీ తీసుకుంటుందని వ్యవస్థాపకులు మ్యాథ్స్ వినోబారెడ్డి తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని 9848418201 కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## 65 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మిడ్జిల్ ఏప్రిల్ 11:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామానికి, తండాలకు బీటి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయడం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జూన్ 23న మిడ్జిల్ మండల కేంద్రానికి రానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆ రోజు మిడ్జిల్ మండలం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుందని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ మండలాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులను సీఎం మంజూరు చేస్తారని స్పష్టం చేశారు, మిడ్జిల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో సుమారు 42 లక్షల రూపాయల అవినీతి జరిగిందని, ఉర్కొండలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకుతీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, ఎమ్మార్వో ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరణ.



మిర్యాలగూడ ఏప్రిల్ 11 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత గారి ఆదేశాల మేరకు ఈనెల 09-04-2026 నుండి 23-04-2026 వరకు నిర్వహించే పోషణ పక్వాడా లో భాగంగా ఈరోజు ఇస్లాంపురం సెక్టర్ పరిధిలోగల సుభాష్ నగర్-2 అంగన్వాడీ కేంద్రంలోఒక శిశువు కు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరణలి కార్యక్రమం పై సమావేశం నిర్వహించి సూపర్ వైజర్ నాగమణి గారు మాట్లాడుతూ తల్లులకు1000 రోజులు అంటే గర్భం దాల్చిన రోజు నుంచి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు ఉన్న కాలం. ఈ కాలాన్నే గోల్డెన్ 1000 రోజులు అంటారు. అని ఈ రోజుల్లోనే బిడ్డ జీవితాంతం ఆరోగ్యానికి పునాది పడుతుంది.అని 1000 రోజులు ఎలా లెక్క?గర్భం దాల్చినప్పటి నుంచి డెలివరీ వరకులి: 270 రోజులుపుట్టినప్పటి నుంచి 1 సంవత్సరం వరకులి: 365 రోజులు1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల వరకులి: 365 రోజులు మొత్తంలి: 270 365 365 1000 రోజులు ఈ 1000 రోజులు ఎందుకు అంత ముఖ్యం?1. మెదడు వికాసం 80% పూర్తవుతుందిబిడ్డ పుట్టినప్పుడు మెదడు ఎదుగుదల సైజు 25% మాత్రమే ఉంటుంది. 2 ఏళ్లు నిండేసరికి 80% వికాసం పూర్తవుతుంది. ఈ టైంలో సరైన పోషణ లేకపోతే ఐక్యూ నేర్చుకునే శక్తి దెబ్బతింటుంది. ఇది తర్వాత సరిచేయడం చాలా కష్టం. అని 2. ఎత్తు పెరుగుదలపుట్టినప్పుడు 50 ఛెఎ ఉన్న బిడ్డ 2 ఏళ్లకు 85-90 ఛెఎ పెరగాలి. ఈ 1000 రోజుల్లో ఎత్తు తగ్గితే దాన్నే "స్టంటింగ్ " కురచతనం లేదా పొట్టి అంటారు. ఒకసారి స్టంటింగ్ వస్తే జీవితాంతం ఎత్తు తక్కువగానే ఉంటుంది.3. రోగనిరోధక శక్తితల్లి గర్భంలో ఉన్నప్పుడే, మొదటి 6 నెలలు తల్లిపాలు తాగేటప్పుడే బిడ్డకు రోగాలతో పోరాడే శక్తి వస్తుంది. ఈ టైంలో పోషకాహార లోపం ఉంటే డయేరియా, నిమోనియా లాంటి జబ్బులు త్వరగా వస్తాయి.4. దీర్ఘకాలిక జబ్బుల నివారణ1000 రోజుల్లో సరైన పోషణ అందితే భవిష్యత్తులో షుగర్, బిపి గుండె జబ్బులు, ఊబకాయం వచ్చే రిస్క్ 50% తగ్గుతుంది.ఈ 1000 రోజుల్లో ఏం చెయ్యాలి?లిగర్భం దాల్చినప్పుడులి గర్భిణీ స్త్రీ ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, టీటీ ఇంజెక్షన్, 4 సార్లు ఌచీవీ చెకప్, పాలు-గుడ్డు-ఆకుకూరలు తినడం వంటివి తీసుకోవాలి బిడ్డ కు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలిలి0-6 నెలలు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే.ఇవ్వాలి లి6-24 నెలలుతల్లిపాలు కొనసాగిస్తూనే రోజుకు 3-4 సార్లు ఉడికిన అన్నం, పప్పు, గుడ్డు, కూరగాయలు, పండ్లు తినిపించాలి లిపరిశుభ్రతలిచేతులు కడుక్కోవడం, మరుగుదొడ్డి వాడడం,వంటివి పాటిస్తూ సురక్షిత నీరు త్రాగాలి ఇలాంటి పద్ధతులు పాటించని యడల ఈ 1000 రోజుల్లో వచ్చే పోషకాహార లోపాన్ని తర్వాత ఎంత మంచి తిండి పెట్టినా 100% సరిచేయలేం.లి: మీ బిడ్డ జీవితంలో చదువుల్లో ను , ఉద్యోగం, ఆరోగ్యం అన్నీ ఈ మొదటి 1000 రోజుల మీదే ఆధారపడి ఉంటాయి.అంగన్‌వాడీ కేంద్రంలో ı గ్రోత్ మానిటరింగ్, కౌన్సెలింగ్ ఉచితంగా దొరుకుతాయి. కావున అందరూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు ఈ యొక్క కార్యక్రమం లో సూపర్ వైజర్ : కె నాగమణి అంగన్వాడీ టీచర్స్ : ఏ. చిన్నమ్మ ఎష్త్ర. నర్మధ పి. లత అంగన్వాడీ హెల్పర్స్ :ఏ. మంగమ్మ చంద్రకళ విజయలక్ష్మి గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు కిషోర్ బాలికలు పెద్దలు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు

**జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు నివాళర్పించిన షాద్నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ టీజేఏసీ మరియు ప్రజా, ఉద్యోగ, బీసీ సంఘాల హాజరు హాజరైన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తదితర కౌన్సిలర్**



( లోకల్ గైడ్ షాద్ నగర్)కుల వ్యవస్థ విషవృక్షాన్ని సమూలచ్చేదం చేయడానికి మహోన్నత ఉద్యమం నడిపి భావితరాలకు ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన సాంఘిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజంలో స్వార్థాన్ని విడనాడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ జేఏసీ షాద్ నగర్ (టీజేఏసీ) చైర్మన్ జనార్ధన్, కన్వీనర్ నక్క బాలరాజ్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, సామాజిక నేత బాదేపల్లి సిద్ధార్థ తదితరులు ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలలో బీసీ జనసేన, తదితర ప్రజాసంఘాల నాయకులు పెద్ద



ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతి వేడుక సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో స్వార్థ చింతన ఎక్కువైందని దానిని పక్కన పెట్టాలని సమాజం కోసం సమయం కేటాయించాలని అన్నారు. రాజకీయాలు కుర్చీలో కొట్లాట కోసం సొంత ప్రయోజనాలే తప్ప రాజకీయ నాయకులకు సమాజం గురించి పట్టడం లేదని ఇందులో అందరూ నాయకులు భాగస్వాములేనని దెప్పి పొడిచారు. అనడు మహాత్మా జ్యోతిబాపూలే దంపతులు సమాజం కోసం ముందుకు రాకపోతే విద్యావ్యవస్థ ఏమయ్యేదని ప్రశ్నించారు. జ్యోతిబాపూలే ఆశయాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిబాపూలే ఆశయాలతో ఆదర్శాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా ప్రక్షాళనలో భాగంగా ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. యూనివర్సిటీలకు తీసిపోకుండా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తెలంగాణ వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు. సాంకేతిక విద్యపై దృష్టి పెట్టి ఎటిసి సెంటర్లు అత్యాధునికంగా నిర్మిస్తున్నామని, మొగలిగిద్దలాంటి చారిత్రాత్మక పాఠశాల పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని కానీ పూలే లాంటి మహనీయుల ఆశయాలతో నేడు తెలంగాణలో విద్యకు పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు అల్పాహార ఏర్పాటు కూడా చేయబోతున్నామని, కాస్మోటిక్ చార్జీలను పెంచామని, ఉపాధ్యాయులకు పారదర్శక ప్రీతిలో బదిలీలు జరిపామని విద్యా ప్రక్షాళనలలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతరం టీజేఏసీ చైర్మన్ జనార్ధన్, బాధేపల్లి సిద్ధార్థ, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, చైర్మన్ నక్క బాలరాజు యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పట్టణ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు కుప్పునూరి ప్రవీణ్, కళ్యాణ్ కార్ దిలీప్, మురళీమోహన్ అప్పి, ముబారక్ అలీఖాన్, సుజీవన్, ట్రెజరర్ గొర్ల రాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు గౌడ్, కృష్ణయ్య, సురేష్, బాలరాజు, జంగయ్య, గిరిజన నాయకుడు శీను నాయక్, యువసత్తా లక్ష్మణ్, జంగారి రవి, రామారావు, బెన్నూరి రమేష్, మాదారం నరసింహులు, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్, నర్సింలు, సాములయ్య, కాశన్న, క్రాంతి కుమార్, బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప, జిల్లా నాయకురాలు జలజ, అధికార ప్రతినిధి స్రవంతి రాజ్, జమాల్పూర్ చందులాల్, అనురాధ, రాధమ్మ, పుష్ప, గంగనముని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## సెక్యూరిటీ గార్డుల నూతన టెండర్ విధానాన్ని రద్దు చేయాలి

**పాత విధానాన్నే కొనసాగించాలని సింగరేణి యాజమాన్యానికి విన్నపం**

**మణుగూరు ఎస్.ఓ టు జి.ఎంకు వినతిపత్రం అందజేసిన టియుసిఐ**



భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ :సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకానికి సంబంధించి యాజమాన్యం ప్రవేశపెట్టిన నూతన టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మణుగూరులో (టియుసిఐ అనుబంధ) ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్.ఓ టు జి.ఎం కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 1200 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సంస్థ ఆస్తులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వీరంతా సింగరేణి భూ నిర్వాసితులు, ఓసీ ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులు మరియు మాజీ కార్మికుల వారసులేనని గుర్తు చేశారు. అవుట్ సోర్సింగ్ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు చాలీచాలని జీతాలతో, చట్టబద్ధమైన హక్కులు లేకపోయినా సంస్థ అభివృద్ధి కోసం వారు నిరంతరం శ్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యాజమాన్యం తెచ్చిన నూతన టెండర్ విధానం వల్ల సెక్యూరిటీ గార్డులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఇది వారి ఉద్యోగ భద్రతకు గొడ్డలి పెట్టుగా మారిందని విమర్శించారు. యాజమాన్యం మొండి వైఖరిని వీడి, పాత టెండర్ విధానాన్నే కొనసాగించి కార్మికుల హక్కులను కాపాడాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నూతన విధానం రద్దు అయ్యే వరకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులంతా ఐక్యంగా ఉండి పోరాటాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి. సంజీవరెడ్డి, సతీష్, సుధాకర్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## : రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం నిందితులపై క్రిమినల్ కేసులు**

**లారీ, బొలెరో వాహనాలు సీజ్**

**.....జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**




భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ :పేద ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేసే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హెచ్చరించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై మరియు పోలీస్ యంత్రాంగం సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో సుమారు 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున 1:45 గంటల ప్రాంతంలో ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాల్లోకి ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. ఈ క్రమంలో ఒక లారీని, ఒక బొలెరో వాహనాన్ని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో ఘటనలో టేకులపల్లి మండలంలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రానికి తరలిస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ బియ్యాన్ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం జరిగినట్లు గుర్తించారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి నిందితులపై తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్ మరియు భారతీయ న్యాయ సంహిత కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పేదల బియ్యాన్ని దారిమళ్లించడం తీవ్రమైన నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను నిర్మూలించేందుకు జిల్లాలో నిరంతర తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా రేషన్ బియ్యం నిల్వలు లేదా రవాణా గురించి సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఎజెండా నేటి దేశానికి అవసరం!

## డాక్టర్.ఇసంపెల్లి వేణు

## జాతీయ చైర్మన్ ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

వరంగల్:లోకల్ గైడ్ :నేటి ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి. ఈ యేడాది పొడుగునా ఆ మహాత్ముడి ద్విశత జయంతి సంబరాలు దేశవ్యాప్తంగా జరగనున్నాయి. భారతదేశపు సాంస్కృతిక పునరుజ్జీవన పతాకగా పేరుగాంచిన ఆ మహనీయుడు జన్మించి నేటికి రెండు వందల యేళ్లు కావస్తున్నా.. నేటికీ ఆయన జీవితం గురించి, ఆయన చేపట్టిన ఉద్యమాల గురించీ దేశ ప్రజలలో ప్రచారం తక్కువగానే ఉన్నది. వాస్తవానికి గత 40, 50 యేళ్ల నుండే పూలే గురించి దేశవ్యాప్తంగా చెప్పుకోదగ్గ ప్రచారం మొదలైందని చెప్పాలి. అంతకు మునుపు ఆయన ఉనికిని కాలరాసే ప్రయత్నాలు సాగినవి. మూఢాచారాలనీ, మనువాద భావజాలాన్నీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న ఆధిపత్య శక్తులు.. తమకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం చేసిన వారి నోరునొక్కడమో.. వారి చరిత్రను కనుమరుగు చేసే కుట్రలు పన్నడమో చేశాయి. తెలుగు నాట.. మూఢాచారాలను, బ్రాహ్మణ భావజాలాన్నీ తన కవితలతో ప్రశ్నించిన వేమన చరిత్రను.. రెండు వందల యేళ్ల పాటు మట్టిలో కప్పివేస్తే.. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అనే విదేశీ దొర పుణ్యాన.. ఆ సామాజిక విప్లవ మూర్తి చరిత్ర, ఆయన కవితా సంపద మళ్ళీ మనకు దక్కింది. పూలే విషయంలోనూ అదే తరహా అన్యాయం జరిగింది. మహాత్మా పూలే లోకమాన్య బాల గంగాధర తిలకులిద్దరూ సమకాలీకులే. ఇద్దరూ మహారాష్ట్రలోని పూణె నగర వాసులే. పూలేనేమో.. మనుషులందరూ సమానులేనని వాదించిన ప్రగతిశీల వాది కాగా.. 'లోకమాన్యుడు' మాత్రం అసమానతల చాతుర్వర్ణ వ్యవస్థ బరాబర్ కొనసాగాల్సిందేనని పట్టుబట్టిన నికార్సైన ఛాందసవాది. అమ్మాయిల వివాహ వయస్సు కనీసం 12 యేళ్ళు ఉండాలంటూ 1891లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం చట్టం చేస్తే.. దాన్ని వ్యతిరేకించి, బాల్యవివాహాలు మా హిందువుల హక్కు అంటూ నినదించాడు తిలక్. మహిళలు ఇంటికే పరిమితం కావాలంటూ వాదించేవాడు. అంటరానితనం మా శాస్త్రాల్లోనే ఉంది కాబట్టి తప్పు కాదు, అంటూ పూలే తీసుకొస్తున్న సంస్కరణలను నాడు అడుగడుగునా వ్యతిరేకించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు" అని గొప్పగా నినదించిన ఆ పెద్దమనిషి.. ఆ స్వరాజ్యంపై హక్కు, సమాజంలోని కొన్ని వర్గాల వారిదేనని సైతం వాదించడం చారిత్రక విషాదం. అలాంటి బాలగంగాధర్ తిలక్.. మనందరి హైస్కూల్ పాఠ్యపుస్తకాలలో కొలువు తీరాడు. సమ సమాజం కోసం ఉద్యమించిన పూలే ప్రస్తావన.. నేటికీ పాఠ్యాంశాలలో చోటు దక్కించుకోలేదు!భారతీయ సమాజాన్ని మానవతా విలువల పునాదులపై నిర్మించడానికి గతంలో ఎందరో మహనీయులు కృషి చేశారు. నేడు కొందరు అమాయకంగా భారతదేశంలో సనాతన ధర్మమంటే బ్రాహ్మణ ధర్మమే అని అనుకుంటారు. నిజానికి.. కణాదుడు, అజితకేశ కంబళుడు, చార్వాకులు, లోకాయతులు, జైనులు, బుద్ధుడూ.. ప్రవచించిన సమతాధర్మమే ఈ దేశపు గడ్డపై సనాతన ధర్మం! పాశ్చాత్య నాగరికతలో గ్రీకు దేశానికి చెందిన ప్లేటోని హేతువాద పితామహుడిగా పేర్కొంటారు. ఆ ప్లేటో బ్రతికిన కాలానికి 200 సంవత్సరాలకు ముందే.. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దిలో.. మన గడ్డపై అజిత కేశ కంబళుడు హేతువాదాన్ని, సమతావాదాన్ని ప్రచారం చేసి.. పురోహిత వర్గం ప్రచారం చేస్తున్న మూఢాచారాలను బహిరంగంగా సవాల్ చేశాడు. ఆధునిక యుగంలో ఆ సమతావాద సంస్కృతికి మళ్లీ జీవం పోసి.. ఇంగ్లీషు విద్య వెలుగులో కుల విష వృక్షాన్ని సమూలచ్ఛేదం చేయడానికి మహోన్నత ఉద్యమం నడిపి మహాత్ముడై నిలిచినవాడు జ్యోతిబా పూలే.ఆధిపత్యవర్గాలు తమ దోపిడీ విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని రాబట్టడం కోసమే కృత్రిమంగా చాతుర్వర్ణ వ్యవస్థను సృష్టించారు. అందులో.. దోపిడీ చేసే వారికి పై స్థానాలను అంటగట్టి, సంపద సృష్టికర్తలైన శ్రామిక వర్గాలకు శూద్రులు, అతిశూద్రులు అనే పేర్లను తగిలించారు. ఆధిపత్య వర్గాల దురాగతాలను నిరోధించడానికి, శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి.. పూలే 1873 సెప్టెంబరు 24న 'సత్య శోధక్ సమాజ్' సంస్థను స్థాపించాడు. నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను హక్కులకోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడు. విద్యాజ్ఞానాలను అందుకోవడం ద్వారానే శూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారిలో విద్యావ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచాడు. దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారి కోసం ప్రత్యేక పాఠశాలల నేర్పరిచాడు. దళిత స్త్రీలకు చదువు చెప్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితుల్లో తన భార్య సావిత్రీబాయికి తాను చదువు నేర్పి, ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది ఆమె చేత దళిత స్త్రీలకు చదువు చెప్పించాడు. సత్యశోధక సమాజ్ సభ్యుడైన నారాయణ మేఘాజీ లొఖాండే బొంబాయిలోని మిల్లు కార్మికుల పోరాటాలకు నాయకత్వం వహించారు. భారత కార్మికులకు ఆదివారం సెలవు దినం మరియు మధ్యాహ్న భోజన విరామం రావడం గనక లొఖాండే కృషి ఎంతో ఉన్నది.విగ్రహారాధనను, కుల వ్యవస్థను, వేదాల పవిత్రతను ప్రశ్నించాలని పూలే ప్రజలకు ఉద్బోధించేవాడు. మూఢాచారాలను ఖండిస్తూ ప్రజల్లో హేతువాద ధోరణులను పెంపొందింపజేయడానికి సత్య శోధక్ సమాజ్ సభ్యులు పాటుపడ్డారు. భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధాన కర్తగా పురోహితవర్గం ఉండాల్సిన అవసరమే లేదని పూలే వాదించేవాడు. పురాణాలు, వేదాలు దైవదత్తమైనవి కావని, మనుషులు రాసినవేనని, నేటి కాలానికి అనుగుణంగా వాటిల్లో మార్పులు కూడా చేసుకోవచ్చని వాదించేవాడు.కొందరు స్వార్థపరుల వికృత ఆలోచనల్లోంచే కుల వ్యవస్థ ఆవిర్భవించింది తప్ప భగవంతుడు సృష్టించింది కానేకాదని ఆయన తన సభల్లో వివరించేవాడు. పక్షుల్లో, జంతువుల్లోలేని కుల భేదాలు మానవుల్లో ఎందుకున్నాయని అగ్రవర్ణాల పండితులను ఆయన నిలదీసేవాడు. 1873 సంవత్సరంలో.. పూలేకు, హేరామ్ శాస్త్రి అనే పురోహిత వర్గ ప్రతినిధికీ మధ్యన జరిగిన సంవాదం.. నేటి కాలపు ప్రజలు తప్పక తెలుసుకోవాలి. ఓ ఉదయం పూట పూలే ఇంటికి చేరుకున్న హేరాంశాస్త్రి.. పూలే రచించిన గులాంగిరి పుస్తక ప్రతిని పూలే ముందున్న టేబుల్ మీదికి గిరవాటు చేసి గట్టిగా గద్దిస్తాడు: "ఏమయ్యా పూలే..! నీ గులాంగిరి పుస్తకంలో మా బ్రాహ్మణుల గురించి చెడు రాతలు ఎందుకు రాసావు? మీ శూద్రులు మా బ్రాహ్మణుల కాళ్లు మొక్కాల్సిందేనని పవిత్ర గ్రంధాలలోనే రాసి ఉన్నది కదా..? భగవంతుడి రాతలు అవి. మేము తప్పుడు రాతలు రాసావంటావెందుకు?" దానికి పూలే నింపాదిగా సమాధానమిస్తాడు: "ఎందుకు అబద్ధాలు ఆడుతున్నావ్ హేరాంశాస్త్రి..!? అవి భగవంతుడు రాసిన రాతలు కాదు. స్వార్థపరులైన మీ బ్రాహ్మణులు.. మీకోసం మీరే రాసుకున్నవి. ప్రపంచంలోని ఏ మత గ్రంథాన్ని ఏ దేవుడూ రాయలేదు. అవన్నీ మానవుల రాతలే! మీ అన్యాయాలను ఇక ఆపండి! నేను బ్రాహ్మణిజానికే వ్యతిరేకం. బ్రాహ్మణులు నా సోదరులే. నా సోదరులు చేసిన తప్పులకు

నేను సిగ్గు పడుతున్నాను. సమానత్వం కోసం సాగుతున్న ఉద్యమంలో మీరూ కలసిరండి!" నేటికీ విలువ తగ్గని పూలే సిద్ధాంతానికి.. ఆయన పలికిన ఈ మాటలు అద్దం పడతాయి

## పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మోకుదెబ్బ

రమేష్ గౌడ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్11(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,హన్మకొండ జిల్లా ల బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో శనివారం ములుగు రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతి పూలే 200 జయం తి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డా. చిర్ర రాజు గౌడ్ తదితరులతో పాటు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ఆదనవు కలెక్టర్లు రవి, వై వి గణేష్, సంధ్యారాణి, డిబిసిడివోలు పుష్పలత,వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎండి.అయూబ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారాగోని స్వప్న మురళి గౌడ్, నల్గొండ రమేష్ గౌడ్,జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి తరానికి ఆదర్శం - కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కోరని బాల్ రాజ్.



(లోకల్ గైడ్ ): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కోరని బాల్ రాజ్ అన్నారు. శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయం ఎంతో గొప్పదని ఆయన ఆశయ సాధన కోసం నేటితరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రధానంగా ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, డాక్టర్ బాబు జగ్వాండాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు నందిగామ నరసింహ, బి ఆర్ ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, డి రమేష్ ముదిరాజ్, గగన్ పహడ్ యాదయ్య, బిజెపి నాయకులు కోరని సదానంద్, జాలిగం చిత్తారి, పచ్చ శ్రీనివాస్, పెండ్యాల శ్రీధర్, సాయి మాలిక్, వై గోపాల్, నాయకులు కృష్ణమాచారి, ఎన్ ధనుంజయ్, వీర్లపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ మూత్రవిసర్జన చేస్తే రూ. 500 జరిమానా వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి-శ్రీనివాస్ హెచ్చరిక...?



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్11(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట (26వ వార్డు) లో బహిరంగ మూత్రవిసర్జన చేస్తే రూ. 500 జరిమానా 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ హెచ్చరిక జారీ చేశారు. నర్సంపేట పట్టణంలోని పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వార్డులోని మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ టాకీస్, ఫారెస్ట్ ఆఫీస్, కాంపౌండ్ మధ్య ఉన్న రహదారిపై పాదచారులు, వ్యాపారస్తులు బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తుండటంతో స్థానిక నివాసితులకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందులకు గు రవుతున్నారని. ఇదే విషయమై స్థానికులకు అక్కడ మూత్రవిసర్జన చేస్తున్న వారికి మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగిందని తెలియజేశారు. స్థానికులు మూత్రవిసర్జన చేస్తున్న వారిని నిలదీయగా, వారు తప్పు తెలుసుకొని క్షమాపణలు కోరారు. ఇకపై ఈ ప్రాంతంలో ఎవరైనా మూత్రవిసర్జన చేస్తూ పట్టుబడితే రూ. 500 జరిమానా విధించనున్నట్లు కౌన్సిలర్ ప్రకటించారు. ఈ మేరకు అవగాహన కల్పిస్తూ గోడలపై అంటించేందుకు ప్రత్యేక స్టిక్కర్లను ప్రదర్శించారు. ప్రజల అవసరాల దృష్ట్యా, సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించి మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే అక్కడ ఒక 'సులభ్ కాంప్లెక్స్' (పబ్లిక్ టాయిలెట్) ఏర్పాటుకు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు.పరిసరాల పరిశుభ్రత పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వార్డు కౌన్సిలర్,మండల శ్రీదేవి శ్రీనివాస్26వ వార్డు,నర్సంపేట, మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేశారు.

## ప్రతి పేద కుటుంబ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ భరోసా. లోకల్ గైడ్(' ఖమ్మం) రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం మండలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేట



తిరుమలాయపాలెం, -- 'లోకల్ గైడ్' ప్రతి పేద కుటుంబ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి తిరుమలాయపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన (12) మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, (137) మంది లబ్ధిదారులకు మొత్తం 41 లక్షల 73 వేల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్చెక్కులను అందజేశారు. అలాగే పాలేరు నియోజకవర్గంలోని (331) మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తున్నదని తెలిపారు. పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగలేదని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశతో పాటు మూడో, నాలుగో దశల ఇందిరమ్మ ఇళ్లను కూడా అమలు చేస్తామని అన్నారు.రైతుల కోసం రైతు భరోసా అమలు చేస్తున్నామని, రైతు రుణమాఫీ 2 లక్షల వరకు అమలు చేశామని, సన్న వడ్లకు అదనంగా 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా తగ్గించకుండా, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు అందజేసినట్లు తెలిపారు.కళ్యాణలక్ష్మీ పథకం కొనసాగుతూ మెరుగ్గా అమలు అవుతోందని, సిఎంఆర్ఎఫ్ చెక్కులు నిరంతరంగా అందిస్తున్నామని అన్నారు. పేదల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూఆధునిక ప్రపంచంలో కమ్యూనికేషన్ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖ అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు అవుతున్నాయని, లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి సహాయం అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.అనంతరం మంత్రి హైదర్సాయిపేట



గ్రామంలో ఒక కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో హైదర్సాయిపేట నుండి పడమటి తండ (వయా దర్గా) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. హైదర్సాయిపేట పరిసర ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 10 పనులు 36 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డీపీఓ రాంబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ:మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ప్రేక్షిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు గర్భస్రావం, మత్తు, నిద్ర మాత్రలు నొప్పి నివారణ లాంటివి

చట్ట విరుద్ధంగా అమ్మిన వారిపై కేసు నమోదు చేసి వారి షాపు లైసెన్సు సీజ్ చేస్తాము




రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల: పత్రికా ప్రకటన:11.4.2026 ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ( మెడిసిన్) నియంత్రణ మరియు పంపిణీ కార్యక్రమంపై ఈరోజు సిరిసిల్ల పట్టణంలోని కెమిస్ట్రీ భవనం యందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత గారి అధ్యక్షతన ఔషధ నియంత్రణ అధికారి అడిషనల్ డైరెక్టర్ రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మందుల షాపుల యజమానులు మరియు ఫార్మసిస్టులు డాక్టర్ రాసిన మందుల ప్రేక్షిప్షన్ లేకుండా గర్భస్రావ మందులు(మ్రీూఖఓం) ఇచ్చిన ఔషధనా నియంత్రణ చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా అమ్మినచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని మరియు వారి లైసెన్సును సీజ్ చేస్తామని, మత్తు పదార్థాలు, నిద్ర మాత్రలు కూడా డాక్టర్ సిఫారసు లేకుండా అమ్మకూడదని ప్రైవేట్ ఆస్పత్రిలో యజమానుల మందుల షాపులకు మరియు జిల్లాలో గల మెడికల్ షాపులకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసినారు. మోతాదుకు మించి మందులు వాడిన, డాక్టర్ పిక్సెప్షన్ లేకుండా నొప్పి నివారణ మాత్రలు మరియు నిద్ర మాత్రలు వాడిన శరీరంలోని కాలేయము, మూత్రపిండాలు చెడిపోతాయని అలాగే మానసిక సమస్యలు వస్తాయని, చిన్నపిల్లలకు మందులను దూరంగా ఉంచవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ గార్లు మరియు మందుల షాపుల యజమానులు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాలు ముగింపు

మెడికల్ కాలేజీలో ఫ్లాష్ మాబ్

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

వైద్య కళాశాల పనుల పరిశీలన




రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు.వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలివైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ కు చెందిన కొల్లూరి శంకర్ కుటుంబానికి శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల10వ తరగతి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు.ఈనెల 7న బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల గ్రామపంచాయతీ పరిధిలోని లంబడి తండా శివారు చెరువులో ఈతకు వెళ్లి శంకర్ కుమారుడు 9వ తరగతి విద్యార్థి కొల్లూరి రాజేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు17వేల500 సమకూర్చి శనివారం ఆయనకు అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చేతికి అందివచ్చిన కొడుకు దూరం కావడం ఎంతో బాధాకరమని భవిష్యత్తులో ఆయనకు భగవంతుడు అన్ని విధాలుగా తోడు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు దామెర విజయ్,ఒద్ది రాజేశం,వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా...

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాద బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)న్యాయవాదుల అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి, పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నవీన్ రెడ్డి అన్నారు. న్యాయవాద బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బీరంగూడ జగన్మోహన్ రెడ్డి నూతన కమిటీ సభ్యులతో కలిసి ఈరోజు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి శంకర్, పెబ్బే శ్రీశైలం,విజయ్ కుమార్ గౌడ్,గంజాయి నర్సింలు, నరేష్ కుమార్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## బీసీ జనసేన అధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పాల్గొన్న బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనసేన సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ జనసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రవంతి రాజ్, నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ, నియోజకవర్గం అధ్యక్షులు గడ్డమిది రమేష్, రాములు, వెంకటయ్య టీచర్, షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలు బేబితదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతు సమస్యలపై మొక్కజొన్న పొద్దుతిరుగుడు ధాన్యము కొనకపోవడంపై ఆగ్రహం

బీసీ విద్యార్థుల పీజీ రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

రావిచెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగిన హనుమాన్ మాలధారణ స్వాముల భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్ వెల్కటూర్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్నారు

పలు అభివృద్ధి పనులకు హామీలు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11: సిద్దిపేట లో మాజీ మంత్రి ఎమ్మెల్యే టి హరీష్ రావు పర్యటిస్తూ రైతు సమస్యలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి అంశాలపై స్పందించారు.మొదటగా సిద్దిపేట టౌన్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి తర్వాత సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ను సందర్శించిన ఆయనకు, పొద్దుతిరుగుడు మరియు మొక్కజొన్న ధాన్యం నాలుగు రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన హరీష్ రావు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే మార్కెట్ యార్డ్ను సందర్శించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పంట కొనుగోలులో నిర్లక్ష్యం కారణంగా అనేక చోట్ల రైతులు తక్కువ ధరలకు పంటలు అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని, వెంటనే ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, పంట మార్పిడి చేయమని చెప్పినా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. వడగళ్ల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, రైతు బంధు సాయం సమయానికి అందించాలని కోరారు. బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేశారని ఆరోపిస్తూ, బీసీ విద్యార్థుల పీజీ రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా సిద్దిపేటలోని రావిచెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగిన హనుమాన్ మాలధారణ స్వాముల భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని వెండి ఆభరణాలు సమర్పించారు. హనుమాన్ సర్వ జగత్ రక్షకుడని పేర్కొంటూ, స్వాముల దీక్ష ఫలించి వారి సంకల్పాలు నెరవేరాలని ఆకాంక్షించారు.తదుపరి సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న హరీష్ రావు, పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వెల్కటూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, గ్రామానికి ఇరువైపుల డబుల్ రోడ్లు నిర్మించామని తెలిపారు. భవిష్యత్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పూలే మళ్లీ పుట్టాడా అనే స్థాయిలో బీసీల కోసం జాగృతి ఉద్యమం

పాలకులకు భయం లేదు కాబట్టే మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసీ ఉపకోటా లేదు

బీసీ మహిళలకు ఉప కోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమిద్దాం

మహాత్మా పూలే విగ్రహ ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

ఆయన ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ :లోకల్ గైడ్ :కేంద్రంలోని బీజేపీ పాలకులకు బీసీలంటే భయం లేకపోవటంతోనే మహిళ రిజర్వేషన్ బిల్లులో బీసీ సబ్ కోటా పెట్టలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం జాగృతి ఎంత కమిట్ మెంట్ తో ఉద్యమం చేసిందో బీసీ సబ్ కోటా కోసం అంతే కమిట్ మెంట్ తో పనిచేస్తుందని తేల్చిచెప్పారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే రెండు వందల జయంతి సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కల్వకుంట్ల కవితతో పాటు జాగృతి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, మహిళ రిజర్వేషన్ బిల్లులో బీసీ ఉపకోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. మహాత్మా పూలేనే మళ్లీ పుట్టారా అనే స్థాయిలో తమ పోరాటం ఉంటుందన్నారు. దేశంలో మహిళ రిజర్వేషన్ బిల్లు రావటంలో జాగృతి ఉద్యమమే కీలకం అన్న విషయాన్ని మనమంతా సగర్వంగా చెప్పుకోవాలన్నారు. అంతటితో ఆగకుండా బీసీలకు ఉపకోటా వచ్చే వరకు పోరాడుదామన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ జరగనున్న నేపథ్యంలో అవసరమైతే ఢిల్లీకి వెళ్తామని చెప్పారు. బీసీ కోటా కోసం అన్ని పార్టీల నాయకులతో మాట్లాడుతామని అన్నారు. అధికార బలం ఉందని బీసీ కోటా లేకుండా బిల్లు పాస్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీసీ కోటా వచ్చే వరకు జాగృతి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

పూలే విగ్రహంపై ఎందుకంత నిర్లక్ష్యం?

ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాల్సిన పూలే గారి విగ్రహం విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. అసెంబ్లీ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని జాగృతి డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాము అసెంబ్లీ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరితే ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పూలే జయంతి నాటికి కూడా విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పనులు చేశారే తప్ప పూలే విగ్రహం మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి రోజు నాటికైనా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**పూలే ఆశయాల సాధనే నిజమైన నివాళి**

పూలే ఆశయాల సాధన కోసం అహర్నిశలు పనిచేయటమే ఆయనకు నిజమైన నివాళి అని కవిత అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన సరే వెన్ను చూపకుండా పోరాడిన త్యాగధనులు పూలే గారని చెప్పారు. ఏ విప్లవం వచ్చిన సరే త్యాగం పునాదిగా ఉంటుందని.. సమాజంలో మార్పు తేవాలంటే ముందు ఆ మార్పు మన నుంచే మొదలుకావాలని సూచించారు. జాగృతి చేపట్టే బాట కూడా ముళ్లబాట మాదిరిగానే ఉంటుందని.. పూలే గారికి కూడా అదే జరిగిందని గుర్తు చేశారు. ఎన్ని అవమానాలు, కష్టాలు ఎదురైనా నమ్ముకున్న తోవను వదిలిపెట్టని మహానీయుడు పూలే అని కొనియాడారు. సమాజంలో మార్పు తెచ్చేందుకు కంకణబద్ధులైన మనం కూడా పూలే అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

**ఆర్టిజన్లకు జాగృతి మద్దతు**

విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్లను రెగ్యులర్ చేయాలన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం కొత్తగూడెంలో ధర్నా చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే ప్రయత్నం చేయటం సరికాదన్నారు. వారికి మద్దతుగా రాష్ట్రంలోని ఆర్టిజన్లంతా కొత్తగూడెంలో చేస్తున్న ధర్నాలో జాగృతి నాయకులుగా కూడా పాల్గొంటారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆర్టిజన్ల జీతాలు రూ.40 వేలకు పెంచిందని, ఇందులో తన వంతు ప్రయత్నం చేశానని కవిత గుర్తు చేశారు.

## లింగారెడ్డి గూడాలో రూ. 10 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు..

ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్



( లోకల్ గైడ్ షాద్ నగర్) కాలువ నిర్మాణం లేక ఎదురవుతున్న ఇబ్బందులకు చేపడుతూ ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలోని పదవ వార్డులో అండర్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. పది లక్షల వ్యయంతో ఈ కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కాలువ నిర్మాణం



పూర్తయితే గ్రామంలో దుర్గంధ సమస్య పరిష్కారం అవుతుందని వారు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు వట్టెల మల్లేష్ యాదవ్, దీపిక, వీరేష్ గౌడ్, ఎర్రోళ్ల మమత, అరుణ్ కుమార్, శశాంక్ గౌడ్, మాధవి, గణేష్, బాలమణి, కందూరి అంజయ్య గౌడ్, పంతులు లక్ష్మయ్య, అప్పన్న గారి భాస్కర్ రెడ్డి, గోదా రమేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, పకీర్ భాష, రంగంపల్లి నారాయణ గౌడ్, లక్ష్మయ్య యాదవ్, యాదయ్య, జంగయ్య, రామకృష్ణ, శేఖర్ గౌడ్, ధనుంజయ, ఖాజా పాషా, శ్రీకాంత్ గౌడ్, హరికృష్ణ యాదవ్, రవి, గంటల శంకరయ్య, షాబాద్ శంకరయ్య, అశోక్, శ్రీను, కార్తీక్, అంజయ్య, నారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

## సిద్దిపేటలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు యువతకు ఆదర్శం కావాలని పిలుపు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11: సిద్దిపేట జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబా పూలే జీవిత విశేషాలను నేటి యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. రెండు వందల సంవత్సరాల క్రితం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాల వల్లే నేడు సమాజంలో కులం, మతం, జాతి, లింగ భేదాలు తగ్గి సమానత్వం నెలకొన్నదని పేర్కొన్నారు.జీవితంలో ఎదగాలంటే చదువు ఎంతో ముఖ్యమని భావించి ఎన్నో అవమానాలు ఎదురైనా తన విద్యను కొనసాగించిన మహాత్మ పూలే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అలాగే తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి బాలికల విద్యకు నాంది పలికిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు.సమాజం, కుటుంబం అడ్డంకులు సృష్టించినా దృఢ సంకల్పంతో లక్ష్యాలను సాధించిన జ్యోతిబా పూలే దంపతుల జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, డీఆర్వో నాగరాజమ్మ, బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీ, నాయకులు పయ్యావుల రాములు, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య, మురళీకృష్ణ, నవీన్ గౌడ్, ప్రశాంత్, పర్శరాములు, కోటగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి ఆదర్శం మహాత్మా జ్యోతిరావు పూలె...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గంలోని జజ్జరెల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావుపులే 199వ జయంతి వేడుకలు పూలె పెరియార్ అంబెడ్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే దంపతులు సుమారు 100సంవత్సరాల క్రితమే బాలికల చదువు కోసం మొట్టమొదటిసారిగా పాఠశాలను నిర్మించిన మహనీయులు అని అన్నారు.బాలికలకు చదువు చెబుతున్న క్రమంలో ఆ దంపతులు అనేక అవమానాలు పడుతు అగ్రవర్ణ ఆధిపత్య కులాల చేత అవమానించబడుతు,వాటిని ఎప్పటికప్పుడు వారికున్న చదువు జ్ఞానంతో తిప్పికొడుతు,విద్య చేత వివేకం,జ్ఞానం వస్తుందని అజ్ఞానం తొలగిపోయి విజ్ఞానం వర్ధిల్లుతుందని సమాజంలో అసమానతలు లేని సమాజం ఏర్పడుతుందని తెలియజేసిన వారు అని అన్నారు.ప్రజలకు నిజమైన చరిత్ర వాస్తవాలు తెలుసుకునేలా1873సంవత్సరంలో సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.ఆధిపత్య బ్రాహ్మణ వర్గం బ్రాహ్మ సమాజం,ఆర్య సమాజం ఏర్పాటు చేసి తమ వర్గాల కోసం పని చేస్తే శూద్రులు,అతి శూద్రుల కోసం మహాత్మా జ్యోతిరావు పూలె సత్యశోదక్ సమాజాన్ని ఏర్పాటు చేసారని పేర్కొన్నారు.సాంఘిక సమానత్వాన్ని పెంపొందించడానికి,దళితులను,వెనుకబడిన కులాలను ఇతర కులాలను ఏకం చేయడానికి,కుల పరంగా మతపరంగా సమాజంలో పేరుకుపోయిన దురాచారాలను,సాంప్రదాయాలను మతకట్టుబాట్లను తొలగించడానికి బ్రాహ్మణుడు లేని వివాహం జరుపుకోవడానికి,సత్య అన్వేషణ చేయడానికి,ప్రజలందరినీ ఏకం చేయడానికి సమాజంలో పేరుకుపోయిన అసమానతలను,సాంఘిక దురాచారాన్ని తొలగించడానికి ఈ సత్యశోధక సమాజం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు.మహాత్మా జ్యోతిరావు పూలే ఒక విద్య మాత్రమే కాదు భారత దేశ నిజమైన చరిత్రను తన కలం ద్వారా గులాంగిరి,పూజారి తత్వం విద్య విద్యావిధానంలో బ్రాహ్మణత్వం మొదలగు రచనలుకవితలను రాసారు అన్నారు.మొట్టమొదట శివాజీ సమాదిని కనుగొని శివాజీ జయంతులు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాడుగురి శాంత చినబాబు,ఉప సర్పంచ్ కొట్రంగి రాజకుమార్, కొట్రంగి రమేష్,రంగ ప్రశాంత్,అక్కుకృష్ణ,గొడిసెల స్వామి,మాటూరి కృష్ణ,నల్లవెల్లి అనిరుప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం ఎంపీ రఘునందన్ రావు సిద్దిపేటలో సందర్శన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 11:అక్బర్పేట్ భూంపల్లి మండల ఎంఈఓ దోమకొండ అంజయ్య గౌడ్ గారి కుమారుని వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేటలోని వారి నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, వారు ఆనందంగా, సుఖశాంతులతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటించిన ఆయన, కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి)



ఖమ్మం / తల్లాడ /ఏప్రిల్ /11 :లోకల్ గైడ్ :పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగ్యసాములు కావాలని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు.శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)మాట్లాడుతూ.. భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే 1999 వ జయంతి



అశ్వారావుపేట లోకల్ గైడ్ : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా అశ్వారావుపేట బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహి ళోద్ధరణకు కృషి చేసాడన్నారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని అతను అతని భార్య సావిత్రిబాయిపూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్ కె పకీర్ నాయకులు అంకోలు వెంకటేశ్వరరావు, దేవరకొండ త్రినాథ్, కైలా శ్రీరాములు, మైనం రామకృష్ణ, తెలుగు పండిట్ దుర్గారావు, రిటైర్డ్ ఉద్యోగ అధ్యక్షులు రాజేంద్ర కుమార్, లక్ష్మీ గౌడ్, మోర్ల వెంకన్న, పమిడి లక్షణరావు, ఆరేపల్లి వేణు, తాళం సూరిబాబు, కిలారి మార్కండేయ, వి వెంకటేశ్వరరావు, బూసి పాండురంగ, నూనె హనుమంతరావు, అల్లాడి రామారావు, కూరపాటి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాల సాధనే లక్ష్యం: ధర్మ సమాజ్ పార్టీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 11: సిద్దిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి, ఆయన సామాజిక సమానత్వం, విద్య ప్రాధాన్యతపై చేసిన సేవలను గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో (బీజ,ాజ,ాు-జీూజ మరియు ధర్మ సమాజ్ పార్టీ) జిల్లా నాయకులు బోయిని సదన్ మహరాజ్, ఐ.డి.రాజు, దేవునూరి రవీందర్, జేరిపోతుల భిక్షు, మాంకాలి సురేష్ మహారాజ్, ఐదీఖీ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



మిడ్జిల్ ఏప్రిల్ 11:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సామాజిక సమానత్వం, విద్యా ప్రాముఖ్యత, దళితుల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ నిర్వహించారు ఈ వేడుకలకు సర్పంచ్ ఎడ్ల శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పూలే ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.మిడ్జిల్ మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ ఎంపీటీ గౌస్, నరేందర్ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేవయ్య, విగ్రహ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు బాలయ్య . సీనియర్ నాయకులు బుచ్చయ్య, రాములు, వెంకటయ్య, వెంకట్ సాగర్, రవీందర్, సురేష్ మాదిగ, సురేష్ కుమార్, శ్రీనివాసులు, రామ్, భారత్, అశోక్ ఎండి జహీర్ మరియు వార్డు సభ్యులు కుర్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## హీరపూర్ గ్రామంలో సమావేశంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( లోకల్ గైడ్)ఇంద్రవెల్లి మండలంలోని హీరపూర్ గ్రామంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు గ్రామ ప్రజలతో సమావేశంలో పాల్గొన్నరు గతంలో సీఎం రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో హిరపూర్ గ్రామాన్ని సందర్శించి, గ్రామ ప్రజల సమస్యలు విన్నారు. ఆ సమయంలో



"మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మీ గ్రామానికి వస్తాను" అని హామీ ఇచ్చిన విషయం ఎమ్మెల్యే గారికి గుర్తు చేశారు.ఇటీవల పిప్పిరి గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సభలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు సీఎంను కలిసినప్పుడు, త్వరలోనే హిరపూర్ గ్రామానికి వస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గారు అధికారులను గ్రామానికి పంపించి ప్రజల సమస్యలను సేకరించాలన్నారు. నిన్న గ్రామానికి అధికారులు పంపారు గ్రామంలో ఉన్న సమస్య సేకరించరు. ఈ సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టి కి సభలో వివరిస్తాను సీఎం త్వరలో గ్రామానికి విచ్చేసి, గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపురావ్, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు, సిడం అర్జు, కుడ్మేత విశ్వత్-ూవీజ చైర్మన్ ముఖడే ఉత్తమ్-ూవీజ చైర్మన్ విషం రావు, తానాజీ, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పటేల్లు, మహాజనులు, దేవరీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 11. ( లోకల్ గైడ్). మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురస్కరించుకొని... నల్లగొండ గడియారం సెంటర్లో గల వారి విగ్రహానికి... పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించినారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు,కార్పొరేటర్లు,నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మారగోని గణేష్, పెరిక యాదయ్య, బాణావత్ దీప్లా, పెండెం ధనుంజయ, బొజ్జ వెంకన్న, కందుల లక్ష్మయ్య,గంజి రాజేందర్, వజ్జ శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నిర్మల్ లో భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్...

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (లోకల్ గైడ్ ): తేదీ 13.ఏప్రిల్. 2026 రోజున ఉదయం ఎనిమిది గంటల నుండి నిర్మల్ లోని బాలాజీ కన్వెన్షన్ హాల్ (చైన్ గేట్ దగ్గర ) పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా భియాన్ బి 2026 కార్యక్రమం నిర్వహించడం జరుగనుంది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా 7: కాలంషాలపై శిక్షణ మరియు చర్చించడం జరుగుతుంది.1. సైదాంతిక పునాది 2. చరిత్ర మరియు వికాసం 3. కార్యకలాపాల విస్తారణ మన దృక్పథం4. కార్యకర్తల ప్రవర్తన మరియు నియమావళి 5. సోషల్ మీడియా-ూ× నమో సరల్ ఆఫ్ ల పై చర్చించడం 6. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు మరియు పథకాలు వివరణ 7. మన్ కీ బాత్. బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీ చేసే కార్యక్రమాలపై చర్చించడం మరియు వివరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు , బీజేఎల్పీ నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీ రితేష్ రాథోడ్ , జిల్లా ఇంచార్జి శ్రీ గోపిడీ స్రవంతి రెడ్డి ,రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ , రావుల రాంనాథ్ గ హాజరుకానున్నారు.నిర్మల్ అసెంబ్లీ లోని అన్నీ మండలాల నుండి బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలి

## నూర్జహాన్ మృతికి సిపిఎం సంతాపం. పార్టీ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 11. (లోకల్ గైడ్).తెలంగాణ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు, సిఐటియు నిజాంబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ మృతికి సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వారి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతిని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగర్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వి వెంకటేశ్వర్లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అమె మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఆమె మరణం వామపక్ష ఉద్యమాలకు, ముఖ్యంగా కార్మిక, కర్షక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.ఇండ్ల స్థలాల కోసం, భూపోరాటాల్లో, కార్మిక హక్కుల సాధనలో ఆమె ఎప్పుడూ మిలిటెంట్ ఉద్యమాలలో ముందుందని గుర్తు చేశారు.అభ్యుదయ భావాలతో జీవించి, సమాజ మార్పు కోసం నిరంతరం కృషి చేసింది. ఆమె భర్త ఆనంద్ కూడా పూర్తి కాల కార్యకర్తగా ప్రజానాట్య మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తమ పిల్లలను కూడా చిన్నతనం నుంచే అభ్యుదయ దృక్పథంతో పెంచారు.కామ్రేడ్ నూర్జహాన్ మరణం సీపీఎం నిజాంబాద్ జిల్లా కమిటీకి అపార నష్టం. కుటుంబానికి ఆమె లేని లోటు ఎప్పటికీ తీరనిది. సిపిఎం నల్లగొండ జిల్లా కమిటీ తరపున ఆమెకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. ఆనంద్ కి, వారి పిల్లలకు హృదయపూర్వక సానుభూతి ప్రకటించారు.

## పుల్లూరు బండ అభివృద్ధికి కొత్త దిశ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దుతాం: హరీష్ రావు

- పుల్లూరు బండ .. వ్యాఘ్రపురి...
- పుల్లూరు బండను గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రం..
- దేవాదాయ, టీటీడీ, పంచాయతీరాజ్ నిధులతో ఇప్పటికే కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు.
- హైదరాబాద్ తరహాలో సిద్దిపేట చుట్టూ ఔటర్, రీజినల్ రింగ్ రోడ్ల నిర్మాణం.
- కాలేశ్వరం జలాలతో పచ్చటి పొలాల మధ్య అలరారుతున్న పుల్లూరు బండ గిరి ప్రదక్షిణ.
- శ్రీ స్వయంభు లక్ష్మి నృసింహ స్వామి ని దర్శించుకొన్న హరీష్ రావు గారు..



- సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11: సిద్దిపేట పుల్లూరు బండపై ఉన్న శ్రీ శివాలయంలో ఆంజనేయ స్వామి, నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకప్పుడు పుల్లూరు బండకు కనీస వసతులు కూడా లేవని, కానీ దాతల సహకారం మరియు స్వామివారి ఆశీస్సులతో రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యాలు, ఫంక్షన్ హాళ్లు, పార్కులు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం సహా పలు శాఖల నిధులతో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు.పుల్లూరు బండకు విశాలమైన స్థలం, ప్రాశస్త్యం ఉందని, దీన్ని గొప్ప ఆధ్యాత్మిక మరియు పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో గిరి ప్రదక్షిణ, నిత్య అన్నదానం, గోశాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కాలేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని, డబుల్ రోడ్ల నిర్మాణంతో మరింత అందంగా మారిందన్నారు. అలాగే సిద్దిపేటలో ఇప్పటికే ఔటర్, రీజినల్ రింగ్ రోడ్లు ఏర్పాటు చేసి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యులు సమాజానికి ప్రధాన స్థంభాలు.

డాక్టర్స్ అండ్ డాక్టర్స్ నిర్ధారణ కేంద్రం వైద్యశాల ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)సమాజంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వారు కేవలం వ్యాధులను చికిత్స చేయడానికే పరిమితం కాకుండా ప్రాణాలను రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కష్టకాలంలో ఆశను నింపే మహత్తర సేవలు అందిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.శనివారం మదీనాగూడ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డాక్టర్స్ అండ్ డాక్టర్స్ నిర్ధారణ కేంద్రం మరియు వైద్యశాల" ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రజలకు సమీపంలోనే ఆధునిక వైద్య సేవలుఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు సమీపంలో అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు సమీపంలోనే నాణ్యమైన చికిత్స లభించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని చెప్పారు. ఈ వైద్యశాల ప్రారంభంతో మదీనాగూడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గాంధీ వ్యాఖ్యలుఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని అన్నారు. ప్రజలకు దగ్గరలోనే నిర్ధారణ కేంద్రాలు ఏర్పడడం వల్ల తక్షణ చికిత్స అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు.ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యంవైద్యులు సమాజానికి మార్గదర్శకులని, వారి సేవలు అపూర్వమని నేతలు కొనియాడారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి, నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దిశగాకాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని, ఆరోగ్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య సేవలు అందించేందుకు నాయకులు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యశాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగా ప్రారంభమైన ఈ నిర్ధారణ కేంద్రం ప్రాంతీయ ప్రజలకు సమయానికి వైద్య పరీక్షలు, చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషించనుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో పూడి అమర్, విజయ డాక్టర్ లోకనాథ్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ ప్రముఖ నాయకులు, కార్యకర్తలతో పాటు అరికెలపూడి గాంధీ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం కొల్లూరు గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు గ్రామ శివారులోని జాతీయ రహదారి 63పక్కన సుమారు 40ఏళ్ల వయస్సు గల మగ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు.మృతుని ఆనవాళ్లను పరిశీలిస్తే,అతను బూడిద రంగుపై నలుపు డిజైన్ ఉన్న షర్టు,నలుపు రంగు ట్రాక్ ప్యాంటు ధరించి ఉన్నాడని,చనిపోయే సమయంలో మృతుని నోటి నుండి నురగ వచ్చి ఉందని పేర్కొన్నారు.మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఇతర సమాచారం ఉన్న వారు కోటపల్లి ఎస్సై 8712656556,8712658674 నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## : ఆర్టీజన్ ల డిమాండ్లూ నెరవేర్చాలి తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్.



నారాయణపేట ఏప్రిల్ 11లోకల్ గైడ్ :: తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారని తెలంగాణ జాగృతి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుల 4 రోజు సమ్మె కు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా గవినోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఓ మొస్తారు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ ఉద్యోగులు ఈ ఉద్యమంలో పాల్గొనడంతో కేంద్రానికి తెలంగాణ ఉద్యమం యొక్క ప్రాధాన్యత తెలిసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రతిపక్ష పాత్రలో ఉన్న సమయంలో ఆర్టిజన్ కార్మికులు వెట్టి చాకిరి గురించి ఎక్కువ గా మాట్లాడిన వ్యక్తి ఈ రోజు సి.ఎం .హోదాలో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతను ఆమెతో సహకారం ఉద్యోగులకు ఉంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ కుంటే రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరిం చారు. ఇప్పటికే కేటీపీఎస్ లో గ్రిడ్లు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని గవినోళ్ల శ్రీనివాస్ దుయ్యబట్టారు. ప్రభుత్వ యాజమాన్యం విద్యుత్ ఆర్టిజన్ సమస్య లను త్వరగా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమం ఏసిపడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ లక్ష్మీకాంత్, వినోద్, నర్సింలు, రమేష్, అంజి, అమ్రేష్, నర్సింహ, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.


## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు

బహుజన సాధికారతకు ఆయన మార్గం ఆదర్శం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 11:సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభు రాజ్ గంగపుత్ర పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యను ప్రధాన ఆయుధంగా భావించి సత్యశోధక సమాజ్‌ను స్థాపించి, విద్యార్థులకు విద్య అందించారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్య అత్యవసరమని ఆయన నమ్మకం అని తెలిపారు.అలాగే బహుజనులను ఏకం చేసి సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన మహనీయుడని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్, శ్రీహరి యాదవ్, ఐలయ్య, సుభాష్, రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే - బీసీ సంక్షేమ అధికారి కేశురాం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ అధికారి కేశిరం తెలిపారు. శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి కేషు రాం, బిసి సంఘం నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి మలేష్ యాదవ్, పీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, రంగారెడ్డి జిల్లా బీసీ ఫ్రంట్ అధ్యక్షులు కే కృష్ణ యాదవ్, జంగయ్య, బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



'లోకల్ గైడ్' ఖమ్మం:స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అంటరానితనం మరియూ కుల నిర్మూలన కై పాటుపడిన సామాజిక సంస్కర్త అని వారు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి 1873 సెప్టెంబర్ 24న "సత్యశోధక్ సమాజ్"స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు, అలాగే ప్రస్తుత సమాజంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కుల, మత రహిత సమాజంలో మనమంతా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

-బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే సేవలు చిరస్మరణీయం

&మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శకుడైన మహనీయుడు

-బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ నివాళులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారతదేశ ప్రముఖ సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యకు మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు, సమానత్వాన్ని నెలకొల్పేందుకు మహాత్మా పూలే చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించడంలో, మహిళల అభ్యున్నతికి మార్గం చూపడంలో ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన దారిలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన ఆలోచనలు ఎప్పటికీ ప్రేరణగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు పాల్గొని మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాయిదా తరుణం రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11 కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని శనివారం ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాయిదా తరుణ రోగులకు అవగాహన నిర్వహించారు అనంతరము ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్య అనారోగ్యంగా నట్లయితే మీరు నన్ను సంప్రదించగలరు ఆమె రోగులతో తెలిపారు కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులు వడదెబ్బ లాంటివి అయినప్పటికీ వెంటనే నా వద్ద కచ్చి మందులు తీసుకోవాలని ఆమె తెలిపారు అదేవిధంగా అర్షమొలలు బ్లడ్ ప్రెషర్ శర్మ వ్యాధులు మధుమేహం లాంటి జబ్బులు ఉన్నచో మావద్ద ఆయుర్వేదిక్ మందులు ఇవ్వబడునని డాక్టర్ రోగులకు తెలిపారు

## నిర్మల్‌లో ఘనంగా ‘వారసత్వ సంబురాలు’ ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ పార్థసారథి హాజరు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (లోకల్ గైడ్):నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ‘వారసత్వ సంబురాలు’ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, వైద్య వృత్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వైద్యులు, కార్యక్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు..



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్11(లోకల్ గైడ్ న్యూస్):ములుగు రోడ్డు,వరంగల్.మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, చాహత్ బాజ్ పాయ్ హాజరై పూలే సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా ‘వారసత్వ సంబురాలు’ ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ పార్థసారథి హాజరు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (లోకల్ గైడ్):నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ‘వారసత్వ సంబురాలు’ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, వైద్య వృత్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వైద్యులు, కార్యక్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# సమానత్వం సామాజిక న్యాయం న్యాయమైన విద్యపై గుర్తించిన మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు తీసుకెళ్లవలసిన బాధ్యత అందరూ పైన ఉంది.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 11. (లోకల్ గైడ్) సమానత్వం, సామాజిక న్యాయం ,నాణ్యమైన విద్య కై కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే “ద్వి శతాబ్ది“ ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఆహుతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు



చేస్తున్నదని, ప్రత్యేకించి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇంకా సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఇందులో ఒకేసారి 2,600 పిల్లలు చదువుకోవచ్చని అన్నారు. అలాగే నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. ఈ పాఠశాలలో విద్యార్థులు ఇంటి వద్ద నుండి బస్సులో తీసుకువెళ్లే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద జిల్లాలో 12 మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అలాగే కులాంతర వివాహం చేసుకున్న 21 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహకారం అందించడం జరిగిందని చెప్పారు .అలాగే వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని, ప్రశ్నించే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా శనివారం క్లాక్ టవర్ చౌరస్తానుండి నో డ్రగ్స్ క్యాంపెయిన్ కింద ర్యాలీ నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు .నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్త మాత్రమే కాదని ,మహిళా చదువు కోసం పోరాటం చేసిన వ్యక్తిఅని ,సమాజంలో అందరూ సమానమని, సమానంగా ఉండాలని ఆలోచించారని మహిళా విద్యకై కృషి చేసిన మహనీయుడని ,వారి జీవిత చరిత్రను విస్తృతంగా విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలకు పూర్వం సమాజంలో పాతుకుపోయిన కులవివక్షతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేశారని ,కుల వ్యవస్థ నిర్మూలనకు దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ఆ రోజుల్లో చదువుకునేందుకు అవకాశం కూడా లేని వారికి ప్రత్యేకించి మహిళలకు విద్యను అందించేందుకు జ్యోతిబాపూలే కృషి చేశారని, సమాజ చైతన్యానికి విద్యనే ముఖ్యమని భావించారని అన్నారు. ఎన్నో ఉద్యమాలు జరిగినప్పటికీ దేశంలో ఇంకా కుల వ్యవస్థ కొనసాగుతున్నదని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ సరిపోదని. అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ,అలాగే బిసి రిజర్వేషన్, మహిళల ఉపకోట కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ , డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మరగొనినవీన్ గౌడ్, అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్ర హరి రామరాజు ,దుడుకు లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, కొండూరు సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, వెంకన్న గౌడ్, భాష్పాక హరి కిషన్, చొల్లేటి రమేష్ ,కేశబోయిన శేఖర్, మిర్యాల యాదగిరి, రాపోలు పరమే,ష్ చిక్కాల రాములు, కంది సూర్యనారాయణ, కే శివ, కొంపల్లి బిక్షపతి, ముంతాజ్, కరుణాకర్ గౌడ్, వాసుదేవ వెంకట నరసయ్య, పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు హాజరయ్యారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11. (లోకల్ గైడ్).మహాత్మ జ్యోతిరావు పూలే 200 సంవత్సరాల జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రంలో విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది .బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకుల లక్ష్మి నారాయణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి మాజీ మార్కెటింగ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకపోయిన రమణ ముదిరాజ్ తెలంగాణ దశ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ల విజయ్ కుమార్ బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మున్నాస ప్రసన్నకుమార్ మైనార్టీ సంఘం బీసీ రాష్ట్ర పట్టణ అధ్యక్షులు పుట్ట వెంకన్న గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వీరమల్లు నాగరాజు గౌడ్ బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరద్వాజ్ పగిళ్ల కృష్ణ డబ్బిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే ఆశయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పాలన .

బీసీలను వంచించిన ప్రభుత్వం.

నల్లగొండలో ఘనంగా పూలే 200వ జయంతి వేడుకలు.

ఎల్ వి రమణ ముదిరాజ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 11. (లోకల్ గైడ్). మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలోని గడియారం సెంటర్ వద్ద నల్లగొండ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ వి రమణ ముదిరాజ్ పాల్గొని పూలే విగ్రహానికి నివాళులర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అన్ని రంగాల్లో దగా చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా వంచిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీలకు ఆర్థిక రుణాలు ఇవ్వడం లేదని, గతంలో కేటాయించిన ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. పూలే కలలుగన్న సామాజిక న్యాయం జరగాలంటే ప్రభుత్వం తన ద్వంద్వ వైఖరిని వీడాలని, లేనిపక్షంలో బీసీలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి చైతన్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మినారాయణ, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.వి. యాదవ్, తెలంగాణ దశ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ల విజయ్ కుమార్, నాయకులు వంగూరి నారాయణ యాదవ్, మున్నాస ప్రసన్నకుమార్, జెర్రిపోతుల రమేశ్ గౌడ్, ఖదీర్, పుట్ట వెంకన్న గౌడ్, వీరమల్లు నాగరాజు గౌడ్, హరిబాబు, సతీష్ యాదవ్, భరద్వాజ్, పగిళ్ల కృష్ణ, డబ్బిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తే, రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 11: రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి వాహనదారు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ సూచించారు. డిఫెన్స్ డ్రైవింగ్ అంటే మన తప్పు కాకపోయినా ఇతరుల తప్పులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఇది చాలా ముఖ్యమైన నైపుణ్యమని ఇది ప్రతి డ్రైవర్ కలిగి ఉండాలని తెలిపారు.అరయివ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు మరియు గ్రామ సభలలో డిఫెన్స్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని మరియు కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, అందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ తెలిపారు.ఎస్పీ కొన్ని ముఖ్యమైన అంశాలు తెలిపారు.వాహనం నడిపేటప్పుడు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.ముందున్న వాహ నంతో సురక్షిత దూరం పాటించాలివేగాన్ని నియంత్రణలో ఉంచాలిమద్యం సేవించి వాహనం నడపకూడదుమొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలనీ,ట్రాఫిక్ నియమా లను కచ్చితంగా పాటించా లనీ అన్నారు.రోడ్డు ప్రమా దాలలో ఎక్కువగా యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువతబాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరా రు.జిల్లాలో రోడ్డు ప్రమాదా లను పూర్తిగా నివారించా లంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వీయ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణపేట ఏప్రిల్ 11(లోకల్ గైడ్:నేరాల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించా లని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. నారాయణపేట సర్కిల్, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డీఎస్పీ కార్యాలయంలో శనివారం నేర సమీక్షా సమావేశాన్ని నల్లపు లింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండిం గ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించా లని అధికారులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై సమగ్రంగా చర్చిస్తూ, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు విధానంపై సీఐలు, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు సమయంలో అనుసరించాల్సిన విధానాలు, సేకరించాల్సిన ఆధారాలు, ప్రామాణిక విధానాలు (ఎస్ ఓ పి) గురించి వివరంగా మార్గనిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం దర్యాప్తు జరిపి కేసులను ఛేదించాలని సూచించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు పటిష్ట ఆధారాలు సేకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి వాటిని నిర్మూలించాలని ఆదేశించారు. ఫోక్సో, ఎస్సీ/ఎస్టీ, ఇతర గ్రేవ్ కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి 60 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీసు అధికారి స్టేషన్ మేనేజ్‌మెంట్‌తో పాటు పూర్తి స్థాయి దర్యాప్తు పరిజ్ఞానం కలిగి ఉండాలని, కేసులను ప్రతిరోజు ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు.అరయివ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐలు శివశంకర్, సైదులు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, సతీష్ రెడ్డి, విజయ్, స్టేషన్ రైటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే కు చేయూత ఘన నివాళి



నారాయణపేట ఏప్రిల్ 11:(లోకల్ గైడ్:మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా శనివారం నారాయణపేట లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహి ళోద్ధరణకు కృషి చేసాడ న్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచ రులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశా డనీ తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని అతను అతని భార్య సావి త్రిబాయిఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గద ర్శకులు అయ్యారని అన్నారు. పూలే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్య ను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను1848లో పూణేలో ప్రారంభించాడనీ తెలిపారు.అంతేకాకుండా వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడనీ తెలిపారు.భారతదేశ బాలి కల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొదటి జంట వాటిదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఈశ్వరమ్మ,ప్రధాన కార్యదర్శి టి.మాధవ్ ,కౌన్సిలర్ల మహేష్,భారత్ ,బండి రాజేశ్వరి,కాంగ్రెస్ నాయకులు బండి శివరామ్ రెడ్డి,సంస్థ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ ,సభ్యులు రమేష్, సోఫీ ,చంటి,అనిత,శ్రీను తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\